# కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్న కలెక్టర్



2లో...

- అధికారంలోకి వచ్చిన తరువాత వడ్డీతో సహా చెల్లిస్తాం
- ఆరు గ్యారంటీల్లో ఆరో గ్యారంటీ మాత్రమే అమలు
- ఏడాదిలోపే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 26, ప్రభాతవార్త : ఇక్కడి కలెక్టర్ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్నాడు. తమ పార్టీ నాయకులను పార్టీ మారాలని అడుగుతున్నడంట.. ఇలాంటి సన్నాసినీ కలెక్టర్‌గా తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు మండిపడ్డారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 27, నవంబర్ 2024 16 పేజీలు


# ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా చేపట్టాలి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2వ పేజీలో...

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను అధికార యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు.మంగళవారం న్యూఢిల్లీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, రాష్ట్రం నుండి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల అధికారులతో వరిధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు.

# ఆరుగ్యారెంటీలను అమలు చేసి తీరుతాం

- త్వరలో మంథని గోదావరినదిపై వంతెనకు శంకుస్థాపన
- మంథనిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు
- ప్రజాపాలన విజయోత్సవ సభలో మంత్రి శ్రీధర్‌బాబు



2లో...

మంథని – ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో వాటిని అమలు చేసి తీరుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మంథని శివకిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదిసంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఇష్టారీతిలో దోచుకుందని ప్రస్తుతం తమ ప్రభుత్వం ఖజానాను దృష్టిలో ఉంచుకుని ఆర్థిక క్రమశిక్షణతో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. డిసెంబర్ 3 ప్రభుత్వం ఏర్పాడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ ఉచిత రవాణ సౌకర్యం కల్పించామని ఇంతవరకు రాష్ట్రంలో కోటి ఇరువై లక్షల ఉచిత బస్సు టికెట్స్ ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా ఆనాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ సిలెండర్ ధర పెంచుతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ. 500 ఇస్తామని చెప్పి ఇవ్వటం జరిగిందన్నారు.

# ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో అమానుషం

- డబ్బులు వస్తాయని చెప్పి బాలికతో నగ్నపూజలు
- దారుణానికి పాల్పడ్డ వంట మనిషి



మంథని - ప్రభాతవార్త : ఆదునిక కాలంలోకి వెలుతున్న ఈ తరుణంలో ఇంకా మూఢనమ్మకాలతో ఉంటున్న ఓ మహిళా తనకున్న డబ్బుపిచ్చితో అమాయకురాలైన ఓ విద్యార్థినిని బలి పశువు చేసింది. వివరాల్లోకి వెళ్శితే సోమవారం అర్ధరాత్రి మంథని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహాంలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళా అదే హాస్టల్ ఉండి పదవతరగతి చదువుకుంటున్న విద్యార్థినిచే నగ్నంగా పూజలు చేయించటంతో పాటు వీడియో చిత్రీకరణ చేసిన సంఘటన కలకలం రేపింది.

2 లో..

# మానవత్వాన్ని చాటుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి

## తల్లి, బిడ్డను చూసి చలించి పోయిన మంత్రి కొండా సురేఖ



2లో...

సుల్తానాబాద్ ప్రభాతవార్త: వరంగల్ నుంచి పెద్దపల్లి జిల్లాలోని సబితం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిమిత్తం వెళ్తున్న దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు సుల్తానాబాద్ పూసల రోడ్డు చౌరస్తా వద్ద గల రోడ్డుపై ఒరిస్సాకు చెందిన కార్మికులు తల్లి, కూతురుతో కలిసి వెలుతుండగా చిన్నారి పాప చెప్పులు లేకుండా నడవటాన్ని మంత్రి చిన్నారిని...

# రూ.1.30కోట్ల విలువ చేసే గంజాయి దహనం



10లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో /(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 నుంచి వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల వద్ద నుంచి సీజ్ చేసిన రూ.1.30కోట్ల విలువజేసే ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎన్‌డిపిఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకొని..

# కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్నారు కలెక్టర్

మొదటి పేజి తురువాయి..

ఇవ్వాళ రాజ్యాంగ దినోత్సవమని బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారని, బాబా సాహెబ్ చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. పదవి త్యాగంతో పార్టీని ఏర్పాటు చేసి...ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడి రాష్ట్రం సాధించిన నేత కేసీఆర్ అని మాజీ స్పీకర్ మధుసూధనాచారి అన్నారని అది వంద శాతం నిజమన్నారు. తెలంగాణ ఇప్పుడు రాష్ట్రంగా ఉండి...కాంగ్రెస్ వాళ్లు ముఖ్యమంత్రి, మంత్రి పదవులు అనుభవిస్తున్నారంటే దాని కేసీఆర్ అనే నాయకుడే కారణమన్నారు. కేసీఆర్ పోరాటాన్ని ఎన్ని రకాలుగా చిన్నగా చూపే ప్రయత్నం చేసినప్పటికీ తెలంగాణ ప్రజలు ఆయనను ఎన్నటికీ మరవరని కెటిఆర్ అన్నారు. రాజకీయంగా కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మనకు కొన్ని కష్టాలు రావచ్చు రాజకీయంగా గానీ జీవితంలో కానీ ఎత్తు పల్లాలు సహజమన్నారు. గతేడాది ఇదే సమయంలో కాంగ్రెస్ నాయకులు అరచేతిలో స్వర్గం చూపటంతో కొన్ని చోట్ల ప్రజలు నమ్మి వాళ్లను గెలిపించారని ఇప్పుడు మోసపోయామని బాధపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి పోయినా సరే ఎవరినీ కదిలించిన సరే ఒక్కటే మాట కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండే అని వస్తోందని కెటిఆర్ తెలిపారు. నేతన్నలు, విద్యార్థుల, రైతుల ఆత్మహత్యల సాక్షిగా చెబుతున్నా...ఈ కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని స్పష్టం చేశారు. వాళ్లు చెప్పిన ఆరు గ్యారంటీల్లో ఉచిత బస్సు అనే అర గ్యారంటీ మాత్రమే అమలవుతుందన్నారు. అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల్లాగ వ్యవహరిస్తే మళ్లీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని నేనే ఆ బాధ్యత తీసుకుంటానని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదని. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతుందన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి మొన్న వేములవాడకు వచ్చి నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నా బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా, వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్ ను తిట్టటమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్ కు తిట్లు...ఇవి తప్ప నువ్వేం పీకినవని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలన్నారు. కొడంగల్ లో రైతులు ఏమీ అడిగారని తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారని తెలిపారు. 9 నెలలుగా నిరసన చెబుతున్న, ధర్నాలు చేస్తున్నా వాళ్లకు ఈ ముఖ్యమంత్రి సమయం ఇవ్వలేదని సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ కూడా బతిమాలిన పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవాళ్లని ధ్వజమెత్తారు. ఈ ముఖ్యమంత్రి కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని ఆరోపించారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదని విమర్శించారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని వాళ్లు కూడా 8 రూపాయల నిధులు కూడా



తేలేదని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదని రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉంటే మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో చేశాడని ఎద్దేవా చేశారు. అలాగే ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గారి గురించే మాట్లాడుతున్నారని హైదరాబాద్ లో నాచారం లోని చెప్పుల దుకాణం, హుజుర్ నగర్ లో నాయి బ్రహ్మణుడి షాప్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. 2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరింది. మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనని మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యమన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్ గారికి వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారని కెటిఆర్ వివరించారు. విడిపోతే...చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీ మనుషులే అవుతారని తెలిపారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందన్నారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2 వ తేదీ ఎంత ముఖ్యమో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 కూడా అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యం గా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీల ఎన్నికల్లో గులాభీ జెండా ఎగురవేయాలని నాయకులకు, కార్యకర్తలకు కెటిఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌లు జిందం కళా చక్రపాణి, రామతీర్థపు మాదవి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మాజీ జిల్లా గ్రంథాయల చైర్మన్ ఆకునూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా చేపట్టాలి



మొదటి పేజి తురువాయి..

ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్రంలో దాదాపు 8012 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ అందించడం జరుగుతుందని,ఈ క్రమంలో సన్నరకం,దొడ్డురకం దాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డుదారులకు,వసతి గృహాలు,గురుకులాలకు సన్నబియ్యం అందించే కార్యక్రమం చేపట్టనున్నందున ఆ దిశగా సన్నరకం ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.కొనుగోలుకు సంబందింత రైతుల వివరాలు నమోదు చేసి వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని తెలిపారు.రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం,అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన దాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు 3 రోజులలోగా జమచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ నెల 30న రైతు పండుగ వియోత్సవం లోపు రైతుల ఖాతాలలో 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.దాన్యం కొనుగోలులో ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు,ప్రత్యేక అధికారులు,జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు వారి పరిధిలోని కొనుగోలు ప్రక్రియను సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,అదనపు కలెక్టర్ బిఎస్ లత,గౌతంరెడ్డి,కలెక్టరేట్ ఏవో,హన్మంత్‌రావు,వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి

మొదటి పేజి తురువాయి..



పాప చెప్పులు లేకుండా నడవటాన్ని మంత్రి చిన్నారిని చూసి చలించి పోయి తన కాన్వాయిని మార్కెట్లో అపి ప్రక్కనే గల చెప్పుల దుకాణంలోకి తీసుకెళ్లి తల్లికి, చిన్నారి పాపకు చెప్పులు బట్టలు కొనిచ్చారు. పసి పాపకు బట్టలు, చెప్పను కొనిచ్చి మంత్రి సురేఖ మానవత్వాన్ని చాటుకున్నారు. ఒక్కసారిగా మంత్రి కాన్వాయ్ సుల్తానాబాద్ రాజీవ్ రహదారిపై ఆపడంతో ఏమైందో నని అక్కడ ఉన్న ప్రజలంతా రావడంతో తీరా సన్నివేశాన్ని చూసి మంత్రి సురేఖ స్వయంగా కారు ఆపి చెప్పులు బట్టలు కొనియటాన్ని చూసి స్థానికులు మంత్రిపై ప్రశంసల జల్లులు కురిపించారు.

# ఆర్థిక క్రమశిక్షణతో ఆరుగ్యారెంటీలను అమలు చేసి తీరుతాం



మొదటి పేజి తురువాయి..

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి ఇవ్వటం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5లక్షల నుండి రూ10లక్షలకు పెంచుతామని చెప్పి దానిని అమలు చేయటం జరిగిందన్నార. ఈపథకం కింద పెద్దపల్లి జిల్లాలో దాదాపు 3వేల మందికి పదిలక్షల మేరకు వైద్య సౌకర్యం అందించటం జరిగిందన్నారు. రైతులకు చెప్పిన విధంగా సన్నరకానికి వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ఇవ్వటం జరిగిందన్నారు. రూ.18వేల కోట్లతో రైతు రుణమాఫి చేయటం జరిగిందన్నారు. పెద్దపల్లి జిల్లా రూ.20కోట్ల బోనస్ అందించటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలంలో దాదాపు 50వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని ప్రతినెల సగటున 5వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో 5వేల ఉద్యోగాలు కూడభర్తీ చేయలేదన్నారు. డిసెంబర్ 9 వరకు మరి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన అన్నారు. పిఇటిలకు ప్రమోషన్లు ఇవ్వటం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రజల ఆశీర్వాద కోసం విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నామని అన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణంతో మంతనిలో రూ. 120 కోట్లతో పాఠశాల నిర్మాణం చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మంథని పట్టణ అభివృద్ధిలో బాగంగా మంథని నుండి మంచిర్యాల జిల్లాకు గోదావరినదిపైన రూ.126కోట్లతో వంతెన మంజూరు చేయటం జరిగిందని దీనిని త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగ పట్టణానికి బైపాస్ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయటానికి త్వరలో నిదులు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా మంథనిలో చిన్న ఐటీ కార్యాలయం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దీనిలో 40మందికి ఉపాధి కల్పించటం జరిగిందన్నారు. తాము చేసి చూపెడుతామని అన్నారు. అదేవిధంగా మంథనిలో 150 కుటీర పరిశ్రమలతో మహిళలకు ఐటి పార్కును త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. మంథని ప్రాంతంలో సాగునీటి తాగునీటి వ్యవస్థను మరింత మెరుగు పరిచే విధంగా చర్యలు తీసుకుంటామనా న్నరు.

**అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు...** మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు మంత్రి శ్రీధ ర్‌బాబు సోమవారం అక్షరాభ్యాసం చేయించాడు. ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొనటానికి విచ్చేసిన సందర్బంగా డిడబ్ల్యూవో వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు ఏర్పాటు చేసి వివిధ రకాల స్టాళ్లను ఆయన సందర్శించారు. అనంతరం పలువురు చిన్నారులకు ఆయన అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్‌డివో, మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, పర్శవేన మోహన్‌యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో అమానుషం

మొదటి పేజి తురువాయి..

డబు ్బ పిచ్చి ఉన్న వంటమనిషి విద్యార్థినికి మాయమాటలు చెప్పి నగ్నంగా పూజలు చేస్తే విపరీతంగా డబ్బులు వస్తాయని నమ్మించింది. వంట మనిషి మాటలు నమ్మిన బాలికను వంట మనిషి తన ఇంటికి తీసుకెళ్లగా అక్కడ మరో వ్యక్తి ఉండగా అతని ముందు నగ్నంగా ఉండాలని అప్పుడు పూజలు చేస్తే డబ్బులు విపరీతంగా వస్తాయని చెప్పటంతో విద్యార్తిని వారించినను వినకుండా వారు పూజలు చేసినట్లు తెలిసింది దీనిని అక్కడున్న వ్యక్తి మరోవ్యక్తికి విడియో కాల్ చేసినట్లు తెలుస్తుంది. కాగా భయంతో విద్యార్థిని అక్కడే ఉండే బందువుల వద్దకు తరువాత తల్లిదండ్రుల వద్దకు వెళ్లి విషయం చెప్పిన నాలుగురోజుల తరువాత సోమవారం హాస్టల్‌కు వచ్చిన విద్యార్తితని తల్లిదండ్రులు వంటమనిషిని నిలదీయటంతో విషయం బటయకు వచ్చింది . వెంటనే విద్యార్థిని తల్లిదండ్రులు మంథని పోలీసులకు ఫిర్యాదు చేయటంతో బాలికను ప్రలోభపెట్టిన మహిళలను పోలీసులు అదుపలోకి తీసుకున్నారు . విద్యార్తిని తల్లిదండ్రుల ఫి ర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేయటంతో పాటు దీనివెనుక ఎవరెవరు ఉన్నారనే విషయంపైన విచార ణ చేస్తున్నారు. కాగా ఈ సంఘటన మంథని ప్రాంతంలో చర్చనీయాంశమైంది.



# గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పక్షాన నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ. 12 లక్షల దీంతో మండలంలోని దొంతాపూర్ గ్రామంలో నిర్మించనున్న అంగన్వాడి నూతన భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. అలాగే గాదె పల్లి గ్రామంలో రూ 20 లక్షల భయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిందని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధి విషయంలో సైతం ప్రత్యేక దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. దొంతపూర్, గాదపెల్లి గ్రామాలకు సంబంధించి లిఫ్టుల నిర్వహణ విషయంలో ఏదైనా సమస్యలుంటే అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ విషయంలో గ్రామ సభలు నిర్వహించి పేదవారికి ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, వైస్ చైర్మన్ నర్సింహులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్, ఎన్నం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన రమ్య (19)అనే యువతి ఉరివే సుకొని ఆత్మహత్య కు పాల్పడ్డట్లు ఎస్సై అనిల్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. డబ్బా గ్రామానికి చెందిన పుప్పాల చిన్నయ్య కూతురు రమ్యకు గత రెండు నెలలుగా పెళ్లి సంబంధాలు చూస్తుండగా ఇష్టం లేదని చెప్పింది. సోమవారం రాత్రి భోజనం చేసి పడుకున్న తర్వాత ఉదయం నాలుగు గంటల సమయంలో నిద్ర లేచి చూడగా రమ్య పక్కన కనిపించకపోగా, చుట్టుపక్కల చూడగా ఇంటి వెనకాల రేకుల షెడ్డు ఆసం కర్రకు చున్నీతో ఉరివేసుకొని కనిపించగా కోన ఊపిరితో ఉన్న ఆమెను గమనించి కొడవలితో తాడును కోసి వెంటనే మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా అప్పటికే మరణించింది. పెళ్లి సంబంధాల విషయంలో తల్లిదండ్రుల నిర్ణయాన్ని నిరాకరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తండ్రి చిన్నయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అహర్నిశలు శ్రమించి నిరంతరం అణగారిన జాతుల కోసం పోరాడి నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపి అంటరానితనాన్ని రూపుమాపడానికి శ్రమించారన్నారు. అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశం కోసం పొందుపరిచారన్నారు. . ఈ కార్యక్రమంలో దళిత కులాల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోదంపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తూరి బాబు, నాయకులు కడారి తిరుపతి, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, నక్క గంగాధర్, బొమ్మన పురుషోత్తం, బొమ్మన రాజరత్నం,నలవాల లక్ష్మణ్, బొమ్మన బాబు,సుంకే ప్రకాష్,లింగాల లచ్చయ్య, బొమ్మనశంకర్, దీకొండ అజయ్,కొత్తూరి సుధాకర్,మల్లారపు సురేష్, బొమ్మన రవి, బొమ్మన ఆనంద్, కొత్తూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు జాప్యంపై మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:




పెండింగ్ బిల్లులు చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట నిరసన వ్యక్తంచేశారు. నెలల తరబడిగా బిల్లులు చెల్లించపోవడంతో కిరాణా షాప్ వాళ్లు అప్పు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అధికారుల తనిఖీలు, మరోవైపు వారి వేధింపులతో లక్షల కొద్ది అప్పులు చేసి పిల్లలకు నాణ్యమైన భోజనం అందచేస్తున్న మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచకపోవడం విచారకరమన్నారు. ఒక సంవత్సర కాలంలో నిత్యవసర సరుకుల ధరలు మాత్రం మూడు మార్లు పెరిగినట్లు వాపోయారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలనెల ప్రభుత్వమే నిత్యవసర సరుకులు,గ్యాస్ సీలిండర్లు పంపిణీ చేసి మధ్యాహ్న భోజన కార్మికులను నెల రూ.10వేల వేతనం అందించాలని మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తక్షణం కార్మికులకు రావల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీఓ అనుముల రాజేందర్‌కు అందచేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు రాజమణి, మహేశ్వరి, రేఖ, లక్ష్మణ్, వరలక్ష్మి, నిర్మల, బాలవ్వ, జ్యోతి, లలిత, వరలక్ష్మి, ధనలక్ష్మిలతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

వెల్గటూర్,ప్రభాత వార్త, నవంబర్ 26:



వెలగటూర్ మండలం జగదేవ్ పేట గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి గాను బిల్డింగ్ నిర్మాణం కొరకై ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని 12 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా జగదేవ్ పేట గ్రామంలో మంగళవారం ఎమ్మార్వో శేఖర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ రాజు, అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆండాలు, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ హరీష్, జుపాక ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ పుదరి రమేష్, మాజీ ఉప సర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి, వెంకటస్వామి, గాజుల విజయ్, సోమ శెట్టి రమేష్, గెల్లు శ్రీనివాస్, మన్నె జితేందర్, గుమ్ముల అజయ్, స్వామి, సుమన్, సతీష్, మహేందర్, కొమురయ్య, పవన్, లక్ష్మీనారాయణ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

పెగడపల్లి, ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ, రూ. 15 లక్షలతో రాజరాజేశ్వర ఆలయ ఆవరణ లో సిసి రోడ్డు, రూ.2.20 కోట్లు నిధులతో పెగడపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఏడు మోటలపల్లి తండాకు వెళ్లే లింకు రోడ్డు నిర్మాణం, కస్తూరి భా పాఠశాలకు వెళ్లే దారి రూ.15 లక్షలతో సిసి రోడ్ నిర్మాణానికి , నామాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. సుద్ధపల్లి గ్రామానికి చెందిన సిద్దుల గంగయ్య విద్యుత్ ఘాతంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు రూ . 5 లక్షల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న రు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి చేశామన్నారు. గృహ జ్యోతి పథకం అమలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మనోహర్, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు గౌడ్, నాయకులు తాటిపర్తి శోభారాణి, ఒరుగల శ్రీనివాస్, పూసల తిరుపతి, కడారి తిరుపతి, అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, సింగసాని స్వామి, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, తడగొండ రాజు, కొత్త విజయభాస్కర్, పురుషోత్తం అనిల్ గౌడ్, చెట్ల కిషన్, చాట్ల ప్రశాంత్, కొమురయ్య, దీకొండ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు వల్ల అదిక లాభాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఆయిల్ ఫామ్ పంట సాగు వల్ల రైతులు అధిక ఆదాయం పొందవచ్చని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న ముస్కు సుధాకర్ రెడ్డికి చెందిన ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించారు ఈ సందర్భంగా అంతరపంటగా వేసిన మొక్కజొన్నలను పరిశీలించారు. మొక్క మొక్కకు మధ్య రెండు మీటర్ల దూరం లో పాదులు తీయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ మొక్క నాటిన 14 నుండి 18 నెలల తర్వాత వచ్చే పూతను తొలగించడం ద్వారా వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బోరాన్ లోపం నివారణకు 10 నుండి 20 గ్రాముల ప్లాంట్ వేయాలని సూచించారు.రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో మొక్కలు , 90 నుండి 100శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యం అందిస్తున్నారని ప్రతి సంవత్సరం ఎకరానికి 4200 రూపాయలు ప్రోత్సాహకంగా నాలుగు సంవత్సరాల వరకు రైతుల అకౌంట్లో నగదు జమ చేస్తారని తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు కాసారపు అశ్విని,సంధ్య,శివలీల,గంగాధర్,రైతులు సందర్శనలో పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మెదక్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన గొల్లపల్లి మండలం మల్లన్నపేట విద్యార్థి.9 వ తరగతి చదువుతున్న గాదం శ్రీనాథ్ మెదక్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల లో ప్రతిభ కనబరిచాడు ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమరనాథ్ రెడ్డి విద్యార్థికి సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో చదువులో ,క్రీడలలో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ పతకాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయులు కరుణాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, బాలచంద్రుడు, కుమారస్వామి, చంద్రశేఖర్, శరత్ చందర్, స్రవంతి, నందయ్య మరియు రాజనర్సయ్య పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను, ఆచరణను కొనసాగిద్దామని ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్పల్లి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్గౌడ్, కొంతం రాజంలు అన్నారు. పట్టణంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చౌరస్తా వద్ద 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతరత్న, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాల్లో ఎంతో గుర్తింపు ఉందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కానీ దేశానికి రాజ్యాంగమే లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత దేశంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు సంగ లింగం, గడ్డం వెంకటేష్గౌడ్, ఎడ్ల రమేష్, శంకర్, రాజశేఖర్, ప్రభాకర్, విజయ్కుమార్,దశరథం, సమీర్, కిరణ్లతో పాటూ పలువురు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో...**

భారత రాజ్యాంగ దినోత ్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి రాజ్యాంగ పీఠికతో ప్రతిజ్ఞ చేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని గురించి ఉపన్యసించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం మోహన్ప్రసాద్, ఉపాధ్యాయులు జయలక్ష్మి, జమున, లత, కృష్ణమోహన్, కృష్ణమాచారి, కృష్ణరాజన్, భాను, రామకృష్ణశాస్త్రి, నరేందర్, కిషన్, అశోక్, యూసుఫ్అలీ, సైపొద్దీన్లు పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో...**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమని మన దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. కోరుట్ల సీఐ సురేష్బాబుతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వారు మాట్లాడుతూ దేశంలో ప్రతి విద్యాలయంలో భారతరాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్పించాలన్నారు. అనంరతం సీఐ సురేష్బాబుకు రాజ్యాంగ పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, వుయ్యాల శోభన్, శనిగారపు రాజేష్, చిట్యాల లచ్చయ్య, పసుల కృష్ణప్రసాద్, సురేష్, రాజశేఖర్, మహేష్, రాజమౌళి, నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

కథలాపూర్, ప్రభాతవార్త :



ప్రజాపాలన విజయోత్సవాలు పనుల జాతరలో భాగంగా కథలాపూర్ మండల కేంద్రంలో రూ. కోటి 30లక్షలతో ఆర్అండ్బీ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు సీసీ రోడ్డు, దూలూర్ గ్రామంలో రూ.85లక్షలతో దూలూర్ తక్కలపల్లి రోడ్డుపై లెవల్ వంతెన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి సీతక్క పిలుపు మేరకు శంఖుస్థాపనలు చేపట్టారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో రూ.13కోట్ల 40లక్షలతో 13అభివృద్ధి పనులు చేసుకున్నామన్నారు. గతంలో వర్షాకాలంలో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుకుంటూ వెళ్లే వారని, వారి కోసం ఎన్ఎస్యూఐ నాయకులు ఆందోళనలు చేపట్టారన్నారు. ఏ నాయకుడైనా ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తే చిరకాలం ప్రజల మనస్సులో ఉంటారన్నారు. మండలంలోని సిరికొండ గ్రామానికి 33/11కేవీ సబ్ స్టేషన్ మంజూరీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కుడి, ఎడమ కాలువలకు కనీసం భూసేకరణ కూడా చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 526ఎకరాలకు భూసేకరణకు నోటీఫికేషన్ జారీ చేశామన్నారు. రాళ్లవాగు ప్రాజెక్ట్ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రాజన్న ఆలయ విస్తరణ, వేములవాడ పట్టణ ప్రజల చిరకాల కోరిక రోడ్డు వెడల్పు వంటి అనేక పనులకు అంకురార్పణ చేశారన్నారు. గతంలో ఎమెల్యేగా కాకున్నా చందుర్తి, కోనరావుపేట్, కథలాపూర్, రుద్రంగికి జూనియర్ కళాశాలలు తీసుకువచ్చామన్నారు. గత పాలకులు మేడిపల్లి మండల కేంద్రంలో కనీసం ఇంటర్ కళాశాల తీసుకురాలేకపోయారని, ప్రజా ఆశీర్వాదం వల్ల గెలిచి కళాశాల మంజూరీ చేయించామన్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, రూ. 10సంవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వంలో పెంచామన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని, మళ్లీ వర్షాకాలం వరకు పనులు పూర్తి చేసి విద్యార్థుల అరికాలుకు మట్టి అంటకుండా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, కాంగ్రెస్ నాయకులు దేవీ యాదవ్, మల్లేష్యాదవ్, వెలిచాల సత్యనారాయణ, గడీల గంగాప్రసాద్, అల్లకొండ లింగంగౌడ్, పులి హరిప్రసాద్, ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతా - ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త

వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిని చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఎమెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సీఆర్ఆర్ గ్రాంటు నిధులు రూ. 2కోట్లతో పొరుమల్ల, అయోధ్య గ్రామాల, రూ. 83లక్షల నిధులతో కొండాపూర్ సీతారామాలయం గుట్ట చుట్టు సీసీ రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపనలు చేశారు. ముఖ్యమంత్రి గారి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వసంత, ఎంపీడీఓ పుష్పలత, ఏఈలతో పాటూ పలు శాఖల అధికారులు, ఉమ్మడి మండలాల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్రెడ్డి, రమేష్రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, నూతన మార్కెట్ కమిటీ చైర్మెన్ మ్యాదం వినోద్కుమార్, దాసరి గణేష్, ముస్కెం జలేందర్గౌడ్, కృష్ణ, మార్గం నర్సారెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనకు రాంప్రసాద్ ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త



బ్రిటిష్ కౌన్సిల్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న పరిశోధనకు కోరుట్లకు చెందిన చౌడారపు రాంప్రసాద్ ఎంపికయ్యాడు. ఉన్నత పాఠశాల గణిత బోధనలో ద్విభాషా దృశ్య ఉపకరణాల ప్రభావం అన్న అంశంపై రాంప్రసాద్ నవంబర్ నుండి ఏప్రిల్ 2025వరకు బ్రిటిష్ కౌన్సిల్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిశోధన పత్రం తయారు చేయడానికి ఎంపికయ్యాడు. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ విద్యార్థులకు సులువుగా అర్థం కావడానికి గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘీకశాస్త్రం పాఠ్యపుస్తకానలు ద్విభాషా పుస్తకాలుగా ప్రచరణ చేయడం జరుగుతుంది. పరిశోధనకు ఎంపికైన రాంప్రసాద్ను ప్రధానోపాధ్యాయులు బల్మూరి ఆనంద్రావు, గంగుల నరేశం, మోటూరి రవీందర్, మార్గం రాజేంద్రప్రసాద్లు అభినందించారు.

## ఉత్తమ పారిశుద్ధ్య కార్మికునికి, ఉపాధి కూలీకి సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని గుంలాపూర్ గ్రామంలోని ఉత్తమ పారిశుద్ధ్య కార్మికునికి, ఉపాధి హామి కూలికి సన్మానించారు. ప్రజాపాలన విజయోత్సవాల పనుల జాతరలో పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్, నాయకులు కొత్తపల్లి శంకర్, సురకంటి అరుణ్రావు, భూసం సతీష్, వెంకటేష్, గంగమల్లయ్య, శ్రీనేష్, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఎక్స్గ్రేషియా ప్రొసిడింగ్ పత్రాల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల నియోజకవర్గం నుండి విదేశాలకు వెళ్లిన సోదరులు ప్రమాదవశాత్తు విదేశాల్లో మరణించగా వారి కోరుట్ల ఎమెల్యే కల్వకుంట్ల సంజయ్కుమార్ ఎక్స్గ్రేసియా ప్రొసిడింగ్స్ పత్రాలను మంగళవారం అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 5లక్షల విలువ చేసే ప్రొసిడింగ్ను 7మందికి రూ. ముప్పై 5లక్షల విలువచేసే పత్రాలను అందించారు. అలాగే కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రోత్సాహం నిమిత్తం ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చెక్కులు మంజూరీ కాగా నియోజకవర్గానికి చెందిన 4కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రూ. 10లక్షల చెక్కులను అందించారు.

## భవన నిర్మాణానికి రూ. 3లక్షల ప్రొసిడింగ్ అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని కల్లూర్ గ్రామంలో ఉన్నటువంటి ఈశ్వరీయ బ్రహ్మకుమారీ చారిటీస్ భవన నిర్మాణం కొరకు రూ. 3లక్షల నిధులు మంజూరయ్యాయి. రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేష్రెడ్డి నిధుల నుండి మంజూరైన రూ. 3లక్షల రూపాయల విలువ గల ప్రొసిడింగ్ పత్రాన్ని చారిటీస్ సభ్యులకు కోరుట్ల ఎమెల్యే కల్వకుంట్ల సంజయ్కుమార్ అ ందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్లో రౌడీ మేళా

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్కుమార్ ఆదేశాల మేరకు మెట్పల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో రౌడీ మేళాను పట్టణంలోని పోలీసు స్టేషన్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాములు మాట్లాడుతూ కోరుట్ల సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లంతా సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలపాలకు పాల్పడకూడదని, చట్ట విరుద్ధ పనులు చేయకూడదన్నారు. రౌడీ షీటర్ల ప్రస్తుత వివరాలు సేకరించి వారిపై నిఘా పెంచే విధంగా చ ర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేష్బాబు, ఎస్సైలు శ్రీకాంత్, శ్యామ్రాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ గ్రామాలలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం వడ్డెర కాలనీ గ్రామంలో ప్రజాపాలన విజయోత్స వాలులో భాగంగా పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా 12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూరల్ మోతె గ్రామంలో తురుక కాశీనగర్‌లో 12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ పాఠశాలలో మురుగు దొడ్లనిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రజాపాలన విజయోత్స వాలు సందర్భంగా గ్రామ సపాయి కార్మికులను సాల్వాలతో సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గానికి రేవంత్‌రెడ్డి హాయంలో ఏడాదిలో 100 కోట్ల వరకు పంచాయతీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని దాదాపు 50 కోట్ల బిల్లులు చెల్లించడం సిఆర్ఆర్ నిధులు 20 కోట్ల పైన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ల నిధులు మంజూరు అవడం అర్హులైన అన్ని చర్యలు తీసుకుంటామని నియోజకవర్గంలో 29 పల్లె దవాఖానా ఏర్పాటుతో ప్రజలకు వైద్య సేవలు మరింత చేరు అయ్యేలా మార్గం సులభతరం అవుతుందని తెలిపారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మన ధర్మాన్ని కాపాడుకుంటూ అన్ని సంస్కృతులను గౌరవించాలని అప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోనగిరి నారాయణ, గంగాధర్,స్వప్న,రాజేశ్వర్‌రెడ్డి,గంగారెడ్డి,భిక్షపతి, బాల ముకుందం,గడ్డం నారాయణరెడ్డి, రాజిరెడ్డి,శ్రీనివాస్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.నరేష్,ఎంపిడివో రమాదేవి, ఎమ్మార్వో, శ్రీనివాస్,డిఈ మిలింద్,ఎఈ రాజమల్లయ్య, సిడిపివో మమత,ఎపిఎం గంగాధర్, ప్రజా ప్రతినిధులు,నాయకులు అధికారులు మహిళలు, విద్యార్థులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్.అంబేద్కర్

**-జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్.బిఆర్.అంబేద్కర్ అని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు.కుల పునాదుల మీద జాతిని,నీతిని నిర్మించలేమని లోకానికి చాటిచెప్పిన మహనీయులు అంబేద్కర్ అని పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం తహశీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహంకు ఎమ్మార్పిఎస్‌నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన కుటుంబంలో పుట్టి,తన ప్రజ్ఞా పాఠవాలతో,స్వయంకృషితో ఎదుగుతూ అత్యున్నత స్థానాన్ని అలంకరించిన అపరమేధావి, గొప్ప మానవతావాది,మహోన్నత విద్యావేత్త, బహు ముఖ ప్రజ్ఞశాలి అంబేద్కర్ అన్నారు.బానిసత్వం,కుల నిర్మూలన, అంటరాని తనం, స్వేఛ్చ,సమానత్వంపై పోరాడిన



యోధుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పి ఎస్‌నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో బీర్‌పూర్ ఎంపిపిఎస్ బీర్‌పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం ఆధ్వర్యంలో 75వ బారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఇందులో హెచ్ఎం జూపాక సుదర్శన్ భారత రాజ్యాంగ దినోత్సవం గూర్చి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఇందులో హెచ్ఎం సుదర్శన్ మాట్లాడుతూ 75వ భారత రాజ్యాంగ దినోత్సవం చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన చేశారు.విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు,డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ సముద్రాల శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్,ఉపాధ్యాయులు ఎం.రమాదేవి,బి.స్వరూప పాల్గొన్నారు.

## ఘనంగా సపోస్ క్రిస్మస్ సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ సిఎస్ఐ వెస్లీ చర్చిలో రాత్రి సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఫాస్ట్రేట్ ఛైర్మన్,ఆలయ గురువు రెవ.జీవరత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతంకు సంబంధించిన ప్రత్యేక నాటికను ప్రదర్శించారు.సండే స్కూల్ పిల్లలు,కమిటీ సభ్యులు పరిశుద్ధ బైబిల్ గ్రంథంలోని పాత్రలకు సంబంధించి ధరించిన వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.క్వాయర్స్,సంగీత వాయిద్యాలతో పాడిన భక్తి గీతాలతో క్రైస్తవులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు.అనంతరం జరిగిన ఆరాధనలో గురువు రైట్ రెవ.జీవరత్నం మాట్లాడుతూ క్రైస్తవులు క్రిస్మస్‌ని ఏ విధంగా చూడాలి,క్రిస్మస్ ద్వారా దేవుడు మానవాళికి పంపిన సందేశం ఏమిటి అనే అంశంపై వర్తమానాన్ని అందించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో క్రిస్మస్ సంబరాలు సమీపిస్తున్న క్రమంలో క్రైస్తవ కుటుంబాల్లో అప్పుడే దుస్తుల కొనుగోలుకు సిద్ధమవుతున్నారు.

## సూరారంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

ఎండపల్లి ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో నూతన రోడ్డు పనులకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ రోడ్ల నిర్మాణం కింద రాష్ట్ర ప్రణాళిక ద్వారా మంజూరు కాబడి ఎండపల్లి మండలం లోని సూరారం గ్రామం నుండి గోపాల్ రావు పేట గ్రామం వరకు 2 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో బిటి రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణాన పనులకు శంకుస్థాపన చేయడం హర్షదయాకమని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లను గ్లాసులను విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. ప్లాస్టిక్ రైడ్ లో భాగంగా పట్టణంలోని దుకాణాలను తనిఖీ చేసి, ప్లాస్టిక్ కవర్స్ , గ్లాసులను విక్రయిస్తున్న కొందరు వ్యాపార యజమానులకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, సిబ్బంది ఉన్నారు.



# జగిత్యాల వార్త

## శ్రీ ధన్వంతరి జయంతి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



కార్తీకమాసం శ్రీ ధన్వంతరి జయంతి పురస్కరించుకొని ఆలయంలో ఏకావహం,హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే 12 గంటల ఏకావాహం నిర్వాహకులు ఏర్పాటు చేశారు.లక్ష్మి గణేష్ మందిరం సత్సంగ్ సభ్యులు,ఆలయ సత్సంగ్ సభ్యులు,వివిధ దేవాలయాల సత్సంగ్ సభ్యులు పాల్గొని ఏకావహం భజన చేశారు.భక్తులందరికీ నిర్వాహకులు అల్పాహారం,టీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,చిలుకముక్కు నాగరాజు,ఆలయ ఫౌండర్ డాక్టర్ వి.రాజన్న,అధ్యక్షులు పాల్తేపు శంకర్,డాక్టర్ ధనుంజయ,తవుటు రాంచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను మెరుగుపరచాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ప్రజలు స్వచ్ఛతపై దృష్టి పెట్టి జగిత్యాల మున్సిపాలిటీని పరిశుభ్రమైన ప్రాంతంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని 21వ వార్డులో శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పరిశీలించి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ప్రతిరోజు ఉదయమే కార్మికులు సహాయ ఇన్స్పెక్టర్లు జవాన్లు వీధుల్లో తిరుగుతూ పారిశుద్ధ్య పనులను పరిశీలించాలని ఆదేశించారు.కార్మికుల బయెమెట్రిక్ హాజరుశాతాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని ప్రతి రోజు హాజరు నివేదిక ఇవ్వాలని అన్నారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి ఆ సమస్యను ముందుగా పరిష్కరించాలన్నారు.వంద శాతం ఇంటింటికి వెళ్లి తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని వేరుచేసిన చెత్తను మాత్రమే తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ అల్లే గంగసాగర్,వార్డు ఆఫీసర్స్,శానిటేషన్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు.భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని అన్నారు.ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన స్ఫూర్తికి అనుగుణంగా పనిచేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు.అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బందిచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు కిరణ్‌కుమార్,వేణు,ఆర్ఎస్సైలు డిపివో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి హక్కులే పునాది

-మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి అరుణ్ కుమార్.

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



భారత దేశంలో ప్రజాస్వామ్యానికి హక్కులే పునాది అని,అలాగే ఎలాంటి వివక్ష కు తావు లేకుండా అందరికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పదనమని మెటుపల్లి మున్సిఫ్ కోర్టు న్యాయ మూర్తి ఎన్. అరుణ్‌కుమార్ అన్నారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మెటుపల్లి మున్సిఫ్ కోర్టులో న్యాయమూర్తి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందిచే రాజ్యాంగ పీఠికను మంగళవారం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .ప్రతిజ్ఞ లో భాగంగా.. భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ,ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగాన్ని నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన భావ ప్రకటన, విశ్వాసం ,ధర్మం ఆరాధనల స్వతంత్రాన్ని అంతస్తులోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ ,ప్రధాన కార్య దర్శి వేణుగోపాల్ ,న్యాయవాదులు వెంకటస్వామి, జెడి సుధాకర్, మారుతి, కోర్టు సూపరిండెంట్ లు మురళి ,మోహన్, న్యాయ వాదులు వెంకట నరసయ్య,శ్రీధర్, మహేష్ ,చైతన్య, తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదులపై దాడులు చేస్తే సహించేది లేదు

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:

ప్రజలకు న్యాయాన్ని అందించే న్యాయ వాదులపై దాడులు చేస్తే సహించేది లేదని మెటుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి పేర్కొన్నారు. నిజామాబాద్ కి చెందిన న్యాయవాది ఖాసీం పై గూండాలు దాడి చేసిన ఘటనపై మంగళవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, దాడికి పాల్పడ్డవారు ఎంతటివారైనా, వెంటనే అరెస్ట్ చేసి, వారిపై పోలిసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ సైతం వెంటనే పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తెలంగాణ పార్లమెంట్ సభ్యులు కూడా ఉభయసభల్లో బిల్లు ప్రవేశపెట్టడంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అనంతరం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్, సీనియర్ ఈసి



మెంబెర్ ఒజ్జెల శ్రీనివాస్, జూనియర్ ఈసి మెంబెర్ మన్నె గంగాధర్, లైబ్రరీ సెక్రెటరీ కోట రాజారెడ్డి ,సభ్యులు మగ్గిడి వెంకటనర్సయ్య, నేరేళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగానికి 75 సంవత్సరాల సంబరాలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



భారత రాజ్యాంగం ఆమోదించనబడి నేటికి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా మెటుపల్లి పట్టణంలో అఖిలపక్షం మరియు బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంత పెద్ద దేశానికి ఇంత చక్కటి రాజ్యాంగం ఉండడం వల్లనే దేశంలో ఇప్పటికి కూడా కులాలు మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వంలా ప్రజలంతా కలిసి మెలిసి ఉంటున్నారని ఈ సందర్భంగా యావత్తు ప్రపంచమే మెచ్చుకునే విదంగా ఇంత చక్కటి రాజ్యాంగం అందించినందుకు ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం.డి.షాకీర్ సిద్ధికి ,ఆకుల ప్రవీణ్, బత్తుల భరత్, కోరుట్ల రాజు,మ్యాత కిరణ్, పెద్దపూర్ రంజిత్, బత్తుల నరేష్,మార్గం రాము, బాజిబాయ్,మాక్బుల్,అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో సమావేశం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని మూలరాంపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సదర్ సదర్ మాట్ ప్రాజెక్ట్ భూసేకరణలో భాగంగా కోమటి కొండాపూర్, మూలరాంపూర్ గ్రామాలలో మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ పాల్గొని రైతులతో మాట్లాడారు. కోమటి కొండాపూర్ గ్రామ రైతుల నుంచి 36.39 ఎకరాలు, మూలరాంపూర్ రైతుల నుంచి 16.04 ఎకరాలు భూసేకరణలో ప్రాథమిక తెలంగాణ రాజపత్రం ద్వారా రైతులకు తెల్పనైనది. ఏమైనా అభ్యంతరాలు ఉంటే 60 రోజుల లోపు ఆర్డీవో కార్యాలయంలో వ్రాతపూర్వకంగా ఇవ్వాలని గ్రామసభ ద్వారా తెలిపారు. కాగా కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన 40 మంది రైతులు, మూలరాంపూర్ గ్రామానికి చెందిన 21 రైతులు లకు సంబంధించిన భూములు పైన తెలిపిన విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే చర్యలు తప్పవు

- మెట్‌పల్లి డీఎస్పీ రాములు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా, సెటిల్ మెంట్ల పేరట వేదించినా,చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మెటుపల్లి డీఎస్పీ ఏ. రాములు అన్నారు.మెటుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మెట్పల్లి డీఎస్పీ రాములు, మెటుపల్లి సి. ఐ నిరంజన్ రెడ్డి తో కలిసి రౌడీ షీటర్ల తో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెటుపల్లి సర్కిల్ పరిదిలోని మెటుపల్లి పోలీసు స్టేషన్ లో 24, మల్లాపూర్ లో 13, ఇబ్రహింపట్నం లో 6 , వివిధ మర్డర్ కేసులు, ల్యాండ్ సెటిల్మెంట్, ఇసుక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకి పాల్పడిన మొత్తం 44 మంది రౌడీ షీటర్ లతో సమావేశం నిర్విహించడం జరిగింది. ఈ సమావేశం లో డీఎస్పీ రాములు మాట్లాడుతూ... ఇక నుండి ఎవరు కూడా చట్ట వ్యతిరేక పనులకి పాల్పడిన, సెటిల్మెంట్ ల పేరుతో సామాన్య ప్రజలని వేదించినా, శాంతి భద్రతలకి ఆటంకం కలిగించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటూ వారిపై పి.డి. ఆక్ట్ నమోదు చేయబడునని కఠినంగా హెచ్చరించడం జరిగింది. ఇకనైనా నేర, చట్టవ్యతిరేక కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని చూచిస్తు గతాన్ని విడిచిపెట్టి, సమాజంలో తిరిగి సంఘటితం కావాలని, మంచి ప్రవర్తనను కొనసాగిస్తూ, సాధారణ జీవితాన్ని , చట్టాన్ని గౌరవించే జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ హెచ్చరికలను పాటించడంలో విఫలమైతే అరెస్టు , ప్రాసిక్యూషన్‌తో సహా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపినారు. ఈ సమావేశం లో మల్లాపూర్ ఎస్. ఐ. పి. కిరణ్ కుమార్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలం లోని వెల్లుల్ల గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు నిధులతో మంజూరు కాబడిన వెల్లుల్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో రూ.5 లక్షల తో నిర్మించబోయే ఓపెన్ జిమ్ , వడ్డెర కాలనీలో రూ.3 లక్షల తో రూపాయలతో నిర్మించబోయే నూతన డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనుగంటి నర్సయ్య, నాయకులు మారు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పేదింటి బిడ్డకు కోరుట్ల ఎమ్మెల్యే చేయూత

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణానికి చెందిన తుమ్మ అక్సి తనీట్ పరీక్షలో ర్యాంకు సాధించి జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా ..కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రూ.30 వేల విలువగల పుస్తకాలు మంగళవారం పట్టణంలో ని ఎమ్మెల్యే నివాసంలో అందచేసి చేయూత నిచ్చారు.పేదింటి కుటుంబం అయిన రాజేశం ప్రైవేటు డ్రైవర్ గా పనిచేస్తుండగా ..ఆయన కుమార్తె అక్షిత ను ఎమ్మెల్యే అభినందించారు. మంచి డాక్టర్ అయి పేదలకు సేవలందించాలని ఎమ్మెల్యే అక్షిత ను కోరారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆధ్వర్యంలో మంగళవారం కలిసి కూన గోవర్ధన్ ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి మరిన్ని సేవలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మొగిలిపేట వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,వెంకటగిరి.పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థుల పట్ల ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెటుపల్లి మండలం లోని పెద్దపూర్ గురుకుల పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే ఆకస్మిఖ తనిఖీ చేసారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందించేటువంటి భోజనాన్ని పరిశీలించారు, ఎప్పటికప్పుడు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అలాగే పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## పెద్దాపూర్ పాఠశాల ఫుడ్ ఇంచార్జి సస్పెండ్

-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఫుడ్ ఇన్చార్జిగా ఉన్న హిందీ ఉపాధ్యాయుడు కిషోర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.గురుకుల పాఠశాల లో విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలలో నాణ్యత లోపించి నందున,ఉన్నతాధికారుల నివేదిక మేరకు ఫుడ్ ఇన్చార్జిగా ఉన్న ఆయనను సస్పెండ్ చేసారు. అలాగే పాటశాల ప్రిన్సిపల్ కు మెమోను జారీ చేశారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీవో నూతన కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గం మంగళవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశానుసారంగా సిరిసిల్ల జిల్లా టీజీవో సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు స్థానిక అంకారపు నర్సయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు .ఎన్నికల అధికారిగా పి.శ్రీరామ్ రెడ్డి (టీజీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు) వ్యవహరించారు, ముఖ్య అతిథులుగా వచ్చిన టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్,ఎ.సత్య నారాయణ సమక్షంలో నిర్వహించిన ఎన్నికలకు జిల్లాలోని ప్రముఖ అధికారులు, గెజిటెడ్ హోదా గల సంఘ సభ్యులు జిల్లాలోని దాదాపు 30 శాఖల నుండిఅధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎన్నికలలో జిల్లా నూతన అధ్యక్షులుగా సమరోసెన్, జిల్లా కార్యదర్శి గా సయ్యద్ జబీ ఉల్లా, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ జె.రాజు, కోశాధికారి అబ్దుల్ రసూల్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా డా అంజిరెడ్డి, అబ్దుల్ వాజిద్, ఎన్.శరత్ కుమార్, ఎన్. మల్లిఖా, ఎం.జానకి, జాయింట్ సెక్రటరీలు జి.సాయి కిరణ్, బి.శ్రీకాంత్, వి.చంద్రకళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.సాగర్, పబ్లిసిటి సెక్రటరీ బి.కిరణ్, ఆఫీస్ సెక్రటరీ బి.వరున్, కల్చరర్ సెక్రటరీ కె.వినోద్, స్పోర్ట్స్ సెక్రటరీ వి. లక్షణ్, మరియు ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా ఆర్.శేఖర్, ఎ.కవిత, ఎన్.భాగ్యలక్ష్మీ, ఎం.శ్రావ్యపటేల్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు నూతన కమిటి సభ్యుల కాలపరిమితి 3 సంవత్సరాల కాల పరిమితి అన్నారు.ఎన్నికలు సజావుగా నిర్వహించిన శ్రీరామ్ రెడ్డి గారికి సహకరించిన డా.కె. రామారావు (రంగారెడ్డి అధ్యక్షులు) గారికి జిల్లా నూతన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు తీ.శ్యామ్, ఉపేందర్ రెడ్డి, ఎ.జగన్ మోహన్, ఎ. పరమేశ్వర్, శ్రీమతి శిరీష, సుజాత గార్లు మరియు టిఎన్జీవో అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజాపాలన కళా యాత్ర

బోయినిపల్లి, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రజా పాలన కళా యాత్ర తేది 19 నవంబర్ నుండి డిసెంబర్ 7వ తేది వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర మంగళవారం బోయినిపల్లి మండల కేంద్రం నీలోజిపల్లి, విలాసాగర్ గ్రామాల్లో నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా తరుణంలో ఇచ్చిన హామీలు అమలై విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజా పాలన కళాయాత్ర నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ గంగిపల్లి లచ్చయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు పిట్టల రమేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పెంద్యాల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ఎల్లయ్య, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడపుల గణేష్, పూదూరు సంజీవ్, అంతడపుల ఝాన్సీ, అంతడపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ డిగ్రీ ఉమెన్ కాలేజీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- హాజరైన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీస్ సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్**



**తంగళ్ళపల్లి,నవంబర్ 26, ప్రభాతవార్త:** తంగళ్లపల్లి మండల కేంద్రంలోనీ ట్రైబల్ డిగ్రీ ఉమెన్ కాలేజీలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీస్ సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. రాజ్యాంగం ద్వారా పొందిన హక్కులని భాధ్య తలను గూర్చి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.విద్యార్థినిలు ఆడి,పాడి అందర్నీ అలరించారు.ఈ కార్యక్ర మంలో ఏజిపి కళ్యాణ్ చక్రవర్తి,సీనియర్ న్యాయవాదులు కుంట శ్రీనివాస్,ఆడేపు వేణు,ప్రిన్సిపాల్ రెహానా ఇఫాత్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ

**తంగళ్ళపల్లి,నవంబర్ 26,ప్రభాతవార్త:**



ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పనుల జాతర కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నేతలు శ్రీకారం చుట్టారు.ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన తుమ్మ దేవవరం అనే రైతుకు రూ.80,000 లతో పశువుల పాకను మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ మండలంలోని 30 గ్రామాలలో పనుల జాతర కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల ప్రజలు మేలు జరుగుతుం దన్నారు. అనంతరం ఉత్తమ మల్టి పర్పస్ కార్మికులను ఘనంగా సన్మానించారు.రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ పీఠికను ఎంపీడీవో లక్ష్మీనారాయణ అందరితో చదివించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప రెడ్డి,ప్యాక్స్ ఛైర్మెన్ బండి దేవదాస్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నెరెల్లా నరసింగం గౌడ్,ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ,అధికారులు డిఆర్డిఒ శేషాద్రి,ఏపీడిఒ కోర నరసింహులు,ఎంపీడీవో లక్ష్మీనారాయణ,ఎంపీఒ మీర్జా, నాయకులు లక్ష్మీ రాజం, ప్రతాపరెడ్డి, బాలసాని శ్రీనివాస్,తిరుపతి రెడ్డి,పొన్నం లక్ష్మణ్, కవటి మల్లేశం, సదకర్,ఎల్లయ్య, ఈజీఎస్ అధికారులు,గ్రామ పంచాయితి సిబ్బంది తది తరులు పాల్గొన్నారు..

## అన్ని దానాలలో రక్తదానం గొప్పది

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రాజీవ్ నగర్ కి చెందిన నక్క నారాయణ గారికి ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉందని మోతె రాజిరెడ్డికి తెలియజేయగానే స్పందించి కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మహ మ్మద్ ఇమ్రాన్ ఖాన్ ఎ పాజిటివ్ (9) వ సారి రక్తదానం చేయడం జరిగిందన్నారు. మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కాపాడాలని పిలుపునిచ్చారు. రక్తహీనత,తలసేమియా వల్ల ఎంతో బాధ పడుతున్నారని ఆరోగ్యవంతమైన యువతి,యువకులు ఎవరైనా ప్రతి 3 నెలలకి ఒకసారి రక్తం ఇవ్వొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిద్దె ప్రకాష్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రఘుపతి ఉన్నారు

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

**తంగళ్ళపల్లి,నవంబర్ 26,ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోని చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టోని మాట్లాడుతూ పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు లబ్దిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నేరెళ్ల నరసింగం గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్,మండల నాయకులు బాలసాని శ్రీనివాస్,హరిక రెడ్డి,చందు,చెన్నమనేని ప్రశాంత్,దుర్గరెడ్డి,గుంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ దినోత్సవం మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వర్గీకరణ వ్యతిరేక జిల్లా కమిటీ బాధ్యులు మల్యాల రాజువీర్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 29న రాజ్యాంగ రచనకై రూపొందించిన కమిటిలో బాబాసాహెబ్ అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటి చైర్మన్గా ఎన్నికై ఎవ్వరు సహకరించిన సహకరించపోయిన తాను అనుకున్న లక్ష్యం కోసం నవభారత నిర్మాణం కోసం సువిశాల భారత దేశంలో కుల మత వర్గ ప్రాంత విభేదాలు లేకుండా భవిష్యత్తులో జరుగబోయే ప్రతి విషయాన్ని ముందుచూపుతో రాజ్యాంగంలో పొందుపర్చినట్లు తెలిపారు. రెండు సంత్సరాల 11నెలల 18రోజులు నిద్రాహారాలు మాని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గొప్ప మహనీయులని కొనియాడారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, నాయకులు గన్నె నాగరాజు, దోసం ఉపేందర్, బంద నవీన్, జెల్ల బుదయ్య, దోసల శంకర్, సుదర్శన్, నాందేడ్ మనోజ్కుమార్, అనిల్, శివకుమార్, రాజనర్సు, శనిగరపు ఎల్లయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమగ్ర సామాజిక ఆర్థిక సర్వే డాటా ఎంట్రీ కి ఉపాధ్యాయులను వినియోగించరాదు

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సామాజిక ఆర్థిక కుల గణన విధులను కేటాయించడం వల్ల చాలా పాఠశాలలు కొద్దిరోజులుగా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం లో వెనుకబడుతున్నాయి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామనాథరెడ్డి రెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో రామనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసం కుంటుబడిపోయిందనీ . అదనంగా డాటా ఎంట్రీ కూడా ఉపాధ్యాయులను ఉపయోగించడం వల్ల పూర్తి స్థాయిలో పాఠశాలను నిర్వీర్యం చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులను డాటా ఎంట్రీ విధుల నుంచి తప్పించాలని వారిని పాఠశాలలకు వెళ్లే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని టిపిటిఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి





**విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలి**
**నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**
**వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్‌ను**
**తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యలపైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని బాధితులకు ఏదైనా సమస్యల ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసులు గురించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ 5ఎస్ పనితీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీలు, పరిశుభ్రత, ఫైల్స్, క్రమపద్ధతి, రికార్డు రూమ్, రైటర్ రూం, తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. నేరస్తులపై నిఘా ఉంచాలని, నేరాలు జరిగే ప్రాంతాలపై దృష్టిపెట్టాలని, సైబర్‌నేరాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని అన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ ఆధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘుచందర్, సిఐ కృష్ణారెడ్డి, ఎస్సైలు, సుధాకర్, దత్తాత్రి, కుమారస్వామి, సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు సమర్ధవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభంగా నిలవడమే కాక ప్రపంచ దేశాలకు మన దేశం ఆదర్శంగా నిలవడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ మురళి కృష్ణ, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, సి.ఐ లు శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, ఎస్.ఐ లు కిరణ్, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్, శ్రీనివాస్, దిలీప్, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో.. చలి గజ..గజ

**ఉదయం 8గంటలైన ఇళ్ల నుండి బయటకు రాని జనం**



**హుజురాబాద్, ప్రభాతవార్త:** చలి కాలం ప్రారంభమై, సుమారు నెల రోజులు కావస్తున్న గత నాలుగు రోజుల నుండి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోయి, చలి విపరీతంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు నాలుగు డిగ్రీల వరకు తగ్గినట్లు హైద్రాబాద్ వాతవారణ కేంద్రం మంగళవారం వెల్లడించింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని అనేక మండలాల పరిదిలో పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా చలి గజగజ వణికిస్తున్నది. రాత్రి 7గంటల నుండి ఉదయం 8గంటల వరకు అతి చల్లని గాలులు వీస్తున్నాయి. ఇక అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు మంచు అలుముకుంటుంది. దీనితో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు, రైతు కూలీలు వరి పంట కోతల సీజన్ కావడంతో తప్పనసరి పరిస్థితుల్లో ఇళ్ల నుండి బయటకు రావడం తప్పడం లేదు. వృద్దులు, పిల్లలు స్త్రీలు గ్రామాలలో ఎక్కడ చూసిన చలి మంటలు కాసుకుంటున్నారు. ముఖ్యంగా పట్టణాలలో, గ్రామాలలో శ్వాసకోశ వ్యాదులు ఉన్నవారు ఈ చలిని తట్టుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆసుపత్రులలో జలుబు, దగ్గు, మోసపోయడం, తుమ్ములు రావడం, జ్వారాలతో ప్రజలు ఆసుపత్రులపాలు అవుతున్నారు. వైద్యులు ఆ చల్లటి గాలుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. రోజు రోజుకు చలి పెరుగుతుండడంతో ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, వికలాంగులు, బాలింతలు, పిల్లలు, కార్మికులు, రైతులు, నిరాశ్రయులు జాగ్రత్తగా ఉండాలని వారు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ రోజులు జలుబు, ఫ్లూ, ముక్కు నుండి రక్తం కారడం లాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. తెలంగాణ పల్లెల్లో రాగల మూడు రోజుల పాటు వాతవారణ శాఖ ఎల్లో అలర్ట్ జారి చేసింది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు కరీంనగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలో 9.5 డిగ్రీల లోపు నమోదు అవుతున్నట్లు వాతవారణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. చలి నేపథ్యంలో రాత్రి పూట ప్రయాణాలు మానుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



**కాళ్లు కొంకర్లు తిరుగుతున్న పశుపక్షాదులు..:** అసలే చలికాలం దానికి తోడు ఈ యేడు చలి తీవ్రత మరింత ఎక్కువ కావడంతో ఆరుబయటనే దొడ్లలో చెట్ల కింద వాకిళ్లలో నివాసం ఉండే పశువులు, గేదేలు, మేకలు, గొర్రెలు, కుక్కలు చలి తీవ్రతతో కాళ్లు కొంకర్లుపోయి బిక్కుబిక్కు మంటున్నాయి. పక్షులు, కోతులు చెట్ల మీద నివాసం ఉండకుండా గుట్టబొరియల్లో, పాడుబడ్డ ఇండ్లలో ఈదురుగాలులు తట్టుకోలేక పొద్దుపోయేదాక, ఎండ వచ్చేదాక అందులోనే ఉండిపోతున్నాయి. జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో, రోడ్లపై మంచు కమ్ముకోస్తుంది. రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లాలని, రోడ్లపై వడ్లు ఆరబెట్టిన ప్రాంతాలలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఎదిఏమైనప్పటికి హుజురాబాద్ డివిజన్‌ను చలి గత నాలుగు రోజులుగా గజగజలాడిస్తున్నది.

## విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నతమైన భవిష్యత్

**- జిల్లా విద్యాధికారిని డి.మాధవి - కెజిబివిని సందర్శించిన విద్యాధికారిని**



**ముత్తారం, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని జిల్లా విద్యాధికారిని డి.మాధవి అన్నారు. మంగళవారం ముత్తారం మండల కెజిబివి పాఠశాలను జిల్లా విద్యాధికారిని సందర్శించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. రాజ్యాంగం ప్రతీ ఒక్కరికి సమాన హక్కులను కల్పించిందని, ప్రతి ఒక్క దేశ పౌరుడు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థినీలతో కలిసి ఆమె మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వంట శాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలో డ్రైనేజీ మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన జరిగేలా చూడాలని తెలిపారు. పాఠశాల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని జి.స్వప్న, మనోలత, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## రాజన్నకు ఒక్క రోజే 4 కోట్ల 93లక్షల రికార్డ్ ఆదాయం



**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజన్నకు కార్తీక మాసంలో చివరి సోమవారం ఒక్క రోజే 4 కోట్ల 93లక్షల 7వేల 928 రూపాయల రికార్డ్ ఆదాయం వచ్చింది. ఆలయంలోకి వచ్చే భక్తులకు వివిధ టికెట్ల ద్వారా భారీ ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు. అర్చన టికెట్ల ద్వారా 22వేల 750 రూపాయలు, అదేవిధంగా అభిషేకం టికెట్ల ద్వారా 5వేలు, కట్నాలు, కానుకలు 14వేల 300, కల్యాణ టికెట్ల ద్వారా 3లక్షల 22వేల 500, కేశఖండనం టికెట్ల ద్వారా 68,350, ధర్మశాల కిరాయిల జిఎస్‌టి ద్వారా 19,140, ధర్మశాల కిరాయిల ద్వారా 1,59,500, కోడె మొక్కుబడి ద్వారా 6,516, పల్లకి పెద్ద సేవల టికెట్ల ద్వారా 10,200, ప్రచార శాఖ ద్వారా 30వేల 70 రూపాయలు, ప్రత్యేక కోడె మొక్కుబడి టికెట్ల ద్వారా కోటి 46లక్షల 600 రూపాయలు, పులిహోర ప్రసాదం అమ్మకాల ద్వారా లక్ష 94వేలు, శాశ్వత పూజ టికెట్ల ద్వారా 2వేలు, స్వామివారి లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా 94లక్షల 5వేల 100, ప్రత్యేక బ్రేక్ దర్శనం ద్వారా కోటి 14లక్షల 3వేలు, శీఘ్ర దర్శనం వంద రూపాయల టికెట్ ద్వారా రెండు లక్షల 20వేల 800, నగరేశ్వర ఆలయం సేవల టికెట్ల ద్వారా 44వేల 650, భీమేశ్వరాలయం సేవల టికెట్ల ద్వారా 23వేల 590 రూపాయలు, శ్రీ చండీ సహిత రుద్ర హోమం ద్వారా 1516 రూపాయలు, సంచులు, గంటలు, నూనె డబ్బాలు మొదలగునవి పోగు చేసుకునే లైసెన్స్‌ల ద్వారా 48,291 రూపాయలు, సత్యనారాయణ వ్రతాల టికెట్ల ద్వారా 36,600, మొత్తం 4 కోట్ల 93లక్షల 7వేల 928 రూపాయల ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతో రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది.

## వావిలాల పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మలేరియా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరును అన్ని రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ కేసుల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2 డెంగీ కేసుల వివరాలు అడిగి తెలుసుకోని వారి ఆరోగ్య పరిస్థితిని, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ల్యాబ్ ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సిబ్బంది అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య కు బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, డిప్యూటి డిఎం హెచ్ఓ ఆఫీస్ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శ్యామ్ కుమార్, జోనల్ మలేరియా ఆఫీస్ ఎంపిహెచ్ఈఓ అజయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ మల్లయ్య, సూపర్‌వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ శ్రీధర్, స్టాఫ్ నర్స్ సాయి కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని బిజెపి శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం , న్యాయం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ భారత రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రజలందరికీ బిజెపి జిల్లా శాఖ పక్షాన రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కేంద్రంలోని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగం చూపిన బాటలో నడుస్తుందన్నారు.భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.2015 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రధాని మోదీ పునాదిరాయి వేస్తూ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటివరకు నవంబర్ 26ను కేవలం లా దినోత్సవంగా జరుపుకునే వాళ్ళమని, రాజ్యాంగ పిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తిస్తూ , రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల ను కొనసాగించే విధంగా ప్రధాని నిర్ణయంతో ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నవంబర్ 26న దేశవ్యాప్తంగా రాజ్యాంగ ప్రాధాన్యం, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించిన ఘన కీర్తి , అలాగే అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన చరిత్ర ఉందన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు రాజ్యాంగాన్ని గౌరవించలేదన్నారు.

# మానేరు రివర్ ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టాలి

**జిల్లా కలెక్టర్ కు వెలిచాల సాధన సమితి నేతల వినతి**



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** తుది శ్వాస విడిచే వరకు నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టేలా కృషి చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో మహేశ్వర్ కు, మంగళవారం వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండీ ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వేరువేరుగా వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా కరీంనగర్ నగరపరిధిలో వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని కోరారు.

# పల్లెల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**రూ. 20 లక్షల నిధులతో రాఘవపూర్ నూతన గ్రామపంచాయతీ నిర్మాణం**

**ఊటూరులో రూ. 62 లక్షలతో అభివృద్ధి పనులు**

**మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**




**మానకొండూర్, ప్రభాతవార్త:** పల్లెల్లో మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని రాఘవపూర్, గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే ఊటూరు గ్రామంలో రూ.50 లక్షల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన, రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఊటూరు గ్రామంలో 44 లక్షల నిధులతో త్వరలో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తవుతున్న తరుణంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,డైరెక్టర్ రెమిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, గసికంటి సంపత్,గోపు శ్రీనివాస్ రెడ్డి, బొంగాని సునీల్ గౌడ్,పుట్ట రంగస్వామి, మూల స్వామిగౌడ్,దొమ్మటి మల్లేష్ గౌడ్, వెలిశెట్టి కిషోర్, పూరెల్ల చంద్రమౌళి గౌడ్, వంగల మల్లేశం గౌడ్,తిరుపతి గౌడ్, మనోహర్, బొట్ల కిషన్, చలగంటి సంపత్, సంతోష్,మీస సత్యనారాయణ, కొండ్ర సురేష్,, రామిడి తిరుపతి, బందెల మహేందర్, కనుకం కుమార్, రామగిరి సంతోష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు

**కరీంనగర్ టౌన్ , ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కుల గురించి, వివిధ చట్టాల కు సంబంధించిన బాధితుల నష్ట పరిహారం, సైబర్ నేరాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ యొక్క ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను వినియోగించుకోవాలన్నారు.. ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి తెలుసుకోవాలని, ఇతర చట్టాలపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను చదివించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందన్నారు .. కార్యక్రమంలో లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్,విద్యార్థులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లాధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ గొట్టె భూపతిని పరామర్శించిన మంత్రి

**మంత్రి శ్రీధర్ బాబు**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి గొట్టె శాంత ఇటీవలే మరణించడంతో,మంగళవారం కరీంనగర్ మంకమ్మతోటలోని గొట్టె భూపతి నివాసంలో,గొట్టె సుధీర్ బాబుని, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు.గొట్టె శాంత మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఆయన తెలిపారు.తన రాజకీయ జీవితంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావుతో ఉన్నటువంటి అనుబంధాన్ని మాజీ ఎంపీ గొట్టె భూపతి, మంత్రి శ్రీధర్ బాబుతో గుర్తు చేసుకొని మాట్లాడారు. మంత్రి తో పాటు పరామర్శించిన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్,ఎం డి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్ తది తరులు ఉన్నారు.

## కమీషనరేట్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయకుమార్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బంది అంతా రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ జానీమియా , శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు మినిస్టీరియల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# దీక్ష దివస్‌తో కాంగ్రెస్ దిమ్మ తిరగాలి హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



హుజురాబాద్, (ప్రభాతవార్త): తెలంగాణలో ఉద్యమాలకు, పోరాటాలకు ఊపిరి పోసింది కరీంనగర్ అని, మరోసారి నిరూపించవల్సిన సమయం ఆసన్నమైందని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ నెల 29న కరీంనగర్ జిల్లాలో జరుగనున్న దీక్షా 20వేల సంఖ్యలో ప్రజలు, నాయకులు, కర్తకర్తలు హజరై విజయవంతం చేయాలని కౌశిక్‌రెడ్డి కోరారు. మంగళవారం కరీంనగర్‌లో జరిగిన దీక్ష దివస్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కరీంనగర్‌కు రానున్న సందర్భంగా ఘన స్వాగతం పలకాలని పాడి కౌశిక్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పానలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పోరాటం చేయడం అత్యవసరమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాం గ్రెస్ విఫలమైందని ఆయన కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. దీక్షా దివస్ కార్యక్రమం కరీంనగర్‌కు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువస్తాయని, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కాం గ్రెస్ తీరును ప్రశ్నించడంలో బిఆర్ఎస్ ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, మాజీ మంత్రి కమలాకర్, జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ జెడ్పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, బండ శ్రీనివాస్, హుజూరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవం

హుజురాబాద్, (ప్రభాతవార్త): హుజురాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఘనంగా రాజ్యాం అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. స్వాతంత్య్ర ం సిద్దించి 75 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికి ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల్లో ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక అసమానతలు నేటికి తొలిగిపోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. బడుగు బలహీన వర్గాల వెనుకబాటుతనానికి దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులే కారణమన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అమోదించిందని తెలిపారు. ఇది 1950 జనవరి నుండి అమల్లోకి వచ్చిందని వారు అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అవార్డు గ్రహీత మాడుగుల ఓదెలుకు యువజన సంఘం నేతలు



ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు వంతడుపుల బాబు, ఇల్లందుల సమ్మయ్య, రొంటాల బుచ్చన్న, వేల్పుల రత్నం, సందుపట్ల జనార్దన్, రామ్ రాజేశ్వర్, ములుగు ప్రబాకర్, అంకుస్, రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవి సదానందంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న..

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

హుజురాబాద్, (ప్రభాతవార్త): భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొని, భారత రాజ్యాంగం యొక్క ఔనత్యాన్ని రాజ్యాంగానికి ఉన్న గుర్తింపును ప్రపంచ దేశాలు మన రాజ్యాంగాన్ని అనుసరించి, ఆదర్శంగా తీసుకున్నాయని, ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగ ఆదర్శనీయమని, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ రోజు ప్రతి ఒక్క పౌరుడు దేశంలో ప్రజాస్వామ్య స్వేచ్ఛతో జీవిస్తున్నాము అంటే, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కు అని, దాని గౌరవించి, ఆ సన్మార్గంలో ముందుకు సాగినప్పుడే రాజ్యాంగం మనకు బాసటగా నిలుస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగంలోని పలు విషయాలు భారత దేశ అభివృద్ధికి ఎనలేని సహాయం చేస్తుందని, దేశ అభివృద్ధి మార్గాలు చూపెడుతుందని ఆయన అన్నారు. మన దేశంలో అనేక అంశాలు రాజ్యాంగ హితమైనవని, అదే విధంగా పాలక ప్రభుత్వాలు సైతం రాజ్యాంగంలోని నియమావళిని అనుసరిస్తూ, వారి పరిపాలన కొనసాగిస్తున్నారని, ఇది రాజ్యాంగం యొక్క విశిష్టత అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశానికి రాజ్యాంగం ద్వారా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కు దేశ ప్రజలు ఎంతగానో ఋణపడి ఉండాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గుర్తు చేసారు. అంబేద్కర్ చేసిన కృషి వల్లనే నేడు భారతదేశం గడిచిన 78 ఏళ్లలో భారత దేశం అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రతినిధులందరు రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తిస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంత కృషి చేయాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అని నరేందర్ రెడ్డి అన్నారు. భారతదేశంలో పుట్టి పెరిగిన ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని దానిలో ఇమిడి ఉన్న విషయాలను సమగ్రంగా విశ్లేషించి, ప్రజాస్వామ్య రీతిలో ముందుకు అడుగులు వేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శాసనమండలి ఎన్నికలలో ప్రతి అర్హుడైన పట్టభద్రుడు రాజ్యాంగంలో నిర్దేశించబడినటువంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, సమాజ అభివృద్ధికి చేయుతనివ్వాలని నరేందర్‌రెడ్డి కోరారు. అదే విధంగా మొదటి దశలో ఓటర్ నమోదు చేసుకునేటువంటి పట్టభద్రులు ఇప్పుడు రెండో దశలో నమోదు చేసుకుని, తనకు మద్దతు తెలుపాలని ఆయన రాజ్యాంగ దినోత్సవ సమావేశంలో విజ్ఞప్తి చేసారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యావేత్తలను, ఉత్తమ ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించి, రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం

- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్

- జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు, సదస్సు

పెద్దపల్లి క్రైం, (ప్రభాతవార్త): చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ అన్నారు. ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాలలో, జిల్లా కోర్టు హాల్‌లో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవ వేడుకలు, సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ హజరై మాట్లాడారు. జాతీయ న్యాయ దినోత్సవం ఏర్పాటు, దాని ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. నవంబర్ 26, 1949న మొట్టమొదటి రాజ్యాంగ ప్రతులపై సంతకాలు చేశారని, నవంబర్ 26, 1950న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అందుకే నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రాజ్యాంగం యొక్క పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం విధులు, హక్కుల గురించి వివరించారు. ఆర్టికల్ 51ఎ ప్రాముఖ్యతను వివరించారు. దీని ప్రకారం ప్రతి ఒక్కరూ కూడా రాజ్యాంగం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అదేవిధంగా హెల్మెట్ ఆవశ్యకత, డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ చట్టాలు, రైతులు విత్తనాలు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా రశీదును దుకాణాదారుని వద్ద తీసుకోవాలని తెలిపారు. సెల్‌ఫోన్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల, బార్ అసోసియేషన్ సెక్రటరీ కోటగిరి శ్రీనివాస్, జిపి డివిఎస్ మూర్తి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ మెంబర్స్ నుచ్చు శ్రీనివాస్, కోరండ్ల సంకీర్తన తదితరులున్నారు.







# బాలిక మిస్సింగ్.. స్టేషన్‌లో కేసు నమోదు

జమ్మికుంట, (ప్రభాతవార్త): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెంలో కొడిదల భాగ్య, బక్కయ్య దంపతులకు చెందిన 16 సంవత్సరాల కూతురు రెండు రోజులుగా కనిపించకుండా పోయిందని భాగ్య, బక్కయ్యలు మంగళవారం సాయంత్రం జమ్మికుంట పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సిఐ వరంగంటి రవి విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైనర్ బాలికను ఎవరైన మాయమాటలు చెప్పి తీసుకెళ్లారా..? ఆ అమ్మాయి బంధువుల ఇండ్లకు ఎక్కడికైన వెళ్లిందా..? అన్న అంశంపై, బాలిక స్నేహితులు, చుట్టుపక్కల ఉన్న బంధువుల ద్వారా వివరాలు సేకరిస్తున్నట్లు సిఐ రవి తెలిసింది.

# రూ.1.30కోట్ల విలువజేసే గంజాయి దహనం

## పెద్దపల్లి జిల్లా బ్యూరో

(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.



రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా 2021 నుంచి వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల వద్ద నుంచి సీజ్ చేసిన రూ.1.30కోట్ల విలువజేసే ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎన్‌డిపిఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకొని, న్యాయాధివతుల ముందు కేసు ప్రాపర్టీని ఎఫ్ఎస్ఎల్ కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని కమిషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ వెంకట రమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కమిషనర్ గ్రడ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, సిపి ఎం.శ్రీనివాస్, కమిటీ సభ్యులు అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ జి.సతీష్, అడ్మిన్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఇకపై మత్తుకు బానిసై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా చట్టపరమైన కేసులు నమోదు చేసి పిడి యాక్టు కూడా అమలు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, జైపూర్ ఏసిపి ఎ.వెంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఎఆర్ ఏసిపి సుందర్ రావు, సిసి ఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం తదితరులున్నారు

# క్లీనింగ్ పనులు చేయాలని శిక్ష

పెద్దపల్లి క్రైం, (ప్రభాతవార్త): డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఇద్దరికీ పెద్దపల్లి జిల్లా కోర్టులో క్లీనింగ్ పనులు చేయాలని పెద్దపల్లి న్యాయమూర్తి ఎన్.మంజుల తీర్పు ఇచ్చారని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 13 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులు మంగళవారం హాజరు పరిచినట్లు తెలిపారు. విచారించిన న్యాయమూర్తి మంజుల 13 మందికి 14500 రూపాయల జరిమానా విధించారని తెలిపారు. అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడ్డ సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన మామిడి రమేష్, పెద్దపల్లికి చెందిన పంకజ్ అనే ఇద్దరు వ్యక్తులకు 500 రూపాయల జరిమానాతోపాటు సామాజిక సేవలో భాగంగా మూడు రోజుల పాటు జిల్లా కోర్టులో క్లీనింగ్ పనులు చేయాలని శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని చెప్పారు. బుధ, గురు, శుక్రవారాల్లో క్లీనింగ్ పనుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారని తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త, ఎలిగేడు:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులను వేగవంతం చేశామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు మంగళవారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నాలుగు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధానాలతోనే పాలకులు పరిపాలిస్తున్నారన్నారు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులను శాలువాలతో సన్మానించారు సుల్తాన్పూర్ శివ పెల్లి గ్రామాల చిరకాల కోరికైనా రెండు గ్రామాల లింకు రోడ్డుకు మూడు కోట్ల 95 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు పది లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ఈ ఈ గిరీష్ బాబు డి ఈ దేవేందర్ ఎంపీడీవో భాస్కరరావు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచి వెంకటేశ్వరరావు మాజీ ఉపసర్పంచులు కోరు కంటి వెంకటేశ్వరరావు వెంకటేశ్వరరావు రామచం ద్రరావు మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాలు మానాలి

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాలు మానుకోవాలని ఏ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి కదారి సునీల్ సిఐటియు కార్యదర్శి ముత్యంరావు అన్నారు. జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల విధానాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తున్నదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం అమలు చేయడం లేదని, గత బడ్జెట్లో పన్నుల విధానంలో తెచ్చిన మార్పుల మూలంగా నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయని, విద్య, వైద్యం సామాన్యులకు అందకుండా పోయిందని, నిరుద్యోగం తీవ్రతరం అవుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటు చేయడం మూలంగా ఉపాధి తగ్గి,రిజర్వేషన్లు ఎగిరిపోతున్నాయని, సామాజిక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఏఐటియుసి. సీఐటీయూ నాయకులు కదారి తిరుపతి పోషం, వైనాల రవి ,నరేష్, భీమన్న, బొంకూరి సాగర్, కుక్క అన్వేష్, చింతల మరియా, దొడ్డి బాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:

ఔరాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు . బిజెపి నాయకులు మాట్లాడుతూ 26 నవంబర్ 1949 న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని రాజ్యాంగం యొక్క సిద్ధాంతాలను డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి ఈ రోజును ఎంచుకున్నారని అన్నారు. రాజ్యాంగానికి అనుకూలంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యాయవ్యవస్థలో మార్పులతో రాజ్యాంగ రక్షణ ఆర్టికల్ 370 రద్దు చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ రాజ్యాంగ హక్కును గౌరవిస్తూ నారీశక్తి బిల్లు పరిష్కరణ చేశారని, రాజ్యాంగబద్ధంగానే త్రిపుల్ తలాక్ సమస్యను పరిష్కరించి ముస్లిం మహిళలకు మేలు చేయడం జరిగిందని అన్నారు. రాజ్యాంగానికి లోబడే అయోధ్య వివాదానికి చెక్ పెట్టారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఉదాత్తమైన విలువలను నిలబెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి



, పెద్దపల్లి జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ అయ్యాన్న భూమన్న, జిల్లా సభ్యత్వ ప్రభారి ఆర్ముళ్ళ పోచం , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి అసెంబ్లీ కన్వీనర్లు మండల అధ్యక్షులు మండల ఇన్చార్జులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన పారిశుద్ధ కార్మికులు

ప్రభాతవార్త ఎలిగేడు:



కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ దేశంలో విభజించు పాలించు రాజకీయాలు చేస్తూ కార్మికులను అణగదొక్కే చట్టాలను అమలు చేస్తుందని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లక్ష్మణులు అన్నారు మంగళవారం తహసిల్దార్ బషీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఎలిగేడు లో నిరసనలు వ్యక్తం చేస్తూ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుడు దేవయ్య, నారాయణ, లక్ష్మణ్, ప్రేమ్ కుమార్, చంద్రయ్య, సత్యనారాయణ, చిరంజీవి, రాజులు పాల్గొన్నారు


# వైద్య ఖర్చులకు విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 27వ డివిజన్ గాంధీ నగర్‌కు చెందిన సమీర్ రహమతుల్లా అనే యువకుని వైద్య ఖర్చులకు విహెచ్ఆర్ ఫౌండేషన్ 27వ ఇన్‌ఛార్జి ఎన్.యుగేంధర్ అభ్యర్థన మేరకు ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించిన 10వేల రూపాయలను అందించారు. ఈ మేకు ఫౌండేషన్ రామగుండం ఇన్‌ఛార్జి సిగిరి రాము, టీం సభ్యులు ఈ ఆర్థిక సహాయాన్ని మంగళవారం యువకుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు సదానందం, రాకేష్, మహమూద్, షఫీ, స్థానిక మహిళ భారతమ్మ ఉన్నారు.



పెద్దపల్లి వార్త



# జనాలు మర్చిపోతున్నారని పత్రిక ప్రకటనలా..!?

పాలకుర్తి ప్రభాతవార్త:



జనాలు మర్చిపోతున్నారని పత్రిక ప్రకటనలు చేస్తున్నట్టుగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు కోరకండి చందర్ వ్యవహారం కనబడుతుందని కేశో రాం సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం ఆయన బసంత నగర్ లో విలేకరులతో మాట్లాడుతూ కేశోరాం సిమెంట్ కంపెనీలో కార్మికులకు న్యాయం జరిగిందంటే అది కేవలం రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కృషి వల్లనేనని ఆయన అన్నారు. అధికారంలో లేకున్నప్పటికీ రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కార్మికుల కొరకు పోరాడిన నాయకుడని మనోహర్ రెడ్డి అన్నారు. కంపెనీ చరిత్రలో బేసిక్ అనే హోదా తీసుకువచ్చింది రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ అని ఆయన వివరించారు. అవినీతి వ్యవహారం వల్ల ప్రజలు నిన్ను ఓడించారని మా గురించి తప్పుగా మాట్లాడటం అవివేకమని అన్నారు. కాంట్రాక్టుల కోసం దొంగ దీక్షలు చేస్తున్నట్టు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని మనోహర్ రెడ్డి ఖండించారు. కంపెనీ గేటు ముందుకు వచ్చి తాను కార్మికుల కొరకు శ్రమించానని కోరు కంటి చందర్ నిరూపించినట్లయితే తాను దేనికంటే దానికి సిద్ధమని మనోహర్ రెడ్డి ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు పరుష వేణి శ్రీనివాస్, కూడా కోరు కంటి చందర్ వ్యవహారంపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఇతర కాంగ్రెస్ నాయకులు వాసుదేవరావు రాజు, తెల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు కలగాకుండా చూడాలి

**- అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్**

ప్రభాత వార్త ఎలిగేడు:



వరి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్ అన్నారు మంగళవారం ఎలిగేడు మండల కేంద్రంలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం కొనుగోలను పరిశీలించారు 17 తేమె వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బిల్లులకు తరలించాలని సూచించారు కొనుగోళ్ల రికార్డులను పరిశీలించారు వీరి వెంట ఏపిఎం సుధాకరులతోపాటు నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు

# రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు

ప్రభాత వార్త ఎలిగేడు:



రైతులు వరి పంటలు పూసిన వెంటనే వరి కొయ్యలను కాల్చకుండా కొయ్యలను అలాగే కలియదున్నాలని ఎలి గేడు వ్యవసాయ అధికారి ఉమాపతి అన్నారు మంగళవారం ఎలిగేడు రైతు వేదికలో రైతులకు వరి కోయలపై అవగాహన కల్పించారు కొయ్యలను తగలబెట్టడం వల్ల నేలకు మేలు చేసే క్రిమి కీటకాలు నశించి భూసారపు తగ్గిపోతుందన్నారు కలియ దుండడం వల్ల కొయ్యలలో సేంద్రియ ఎరువుగా మారి కర్బన శాతం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు సురేష్ గణేష్ లతోపాటు రైతులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త




# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

..ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అభివృద్ధి లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందని చెప్పిండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మంగళవారం ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని చాకుంట గ్రామంలో 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం, మరో 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న పనులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి భూమి పూజ చేసి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి నాయకత్వములో ప్రజా ప్రభుత్వం ఏర్పడి జనరంజక పాలన సాగిస్తూ సంవత్సరం పూర్తి కావస్తున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



చైర్మన్ కొత్తూరు మహేష్ మండల తాసిల్దార్ నవీన్ కుమార్ ఎంపీడీవో వేణుగోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశంమండల పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు

## ప్రజలను మభ్యపెట్టెందుకే ప్రజాపాలన విజయోత్సవాలు

....జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేణు



**మల్యాలప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాలు చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్కటి సరిగా అమలు చేయకుండా ఉత్సవాలు జరపడం ప్రజలను మభ్యపెట్ట డా నికే తప్ప మరొకటి కాదని, జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు, మంగళవారం మండలంలోని మేడమ్ పెల్లిలో బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రం అందిస్తున్న ఉపాధి హామీ నిధుల తోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేసుకుంటూ, తామే అభివృద్ధి చేస్తున్నామని పేర్కొనడం హాస్యాస్పదం అన్నారు, కేంద్రం అందిస్తున్న ఈజీఎస్ నిధులు తోనే ఖర్చు పెడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఒక రూపాయి కేటాయించడం లేదన్నారు,ఆసరా పెన్షన్ పెంపు, రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా, కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా మభ్యపెడుతూ ప్రజా పాలన విజయోత్సవాలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు, కేంద్రం అందిస్తున్న ఈజీఎస్ నిధులతోనే కొంతమేరకైన గ్రామాలు అభివృద్ధి నో చుకుంటున్నాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, కార్యక్రమంలో నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్ పిల్లి రాజశేఖర్ మారుతి రంజిత్ కుమార్ గణేష్ మధు శంకర్ మల్లేశం రాజ్ కుమార్ పాల్గొన్నారు

## బోరు వెల్ మంజూరు చేసిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని సమ్మక్క సారక్క గద్దల సమీపంలో నిర్మించిన దుర్గామాత ఆలయానికి బోర్వెల్ మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి బోర్వెల్ కరెంటు మోటర్ ను మంజూరు చేస్తున్నట్లు చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లి సత్యం తెలిపారని నిర్వాహకులు చీకట లచ్చయ్య ఒల్లాల కృష్ణ హరి తెలిపారు అడగగానే బోర్వెల్ కరెంటు మోటారు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం కు కృతజ్ఞతలు తెలిపారు అలాగే సహకరించిన మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి జిల్లా కిసాన్ అధ్యక్షులు పురం రాజేశం పలువురు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## పంటల సాగుపై రైతులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోనిరైతు వేదిక లో రైతులకు పంటల సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రోన్ ద్వారా సాగు చేయడం ,విత్తనాలు విత్తే పద్ధతి ,పురుగు మందులు పిచికారీ చేయడం దుక్కి దున్న కుండా మొక్క జొన్న సాగు చేయడం ఇలాంటి అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు రైతు నేస్తం కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రమ్య జోష్న తాళ్లపల్లి సాయి ప్రసన్న పలువురు రైతులు పాల్గొన్నారు

## సైనిక్ స్కూల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త

మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల లో రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కర్నల్ కెసి రావు, ప్రిన్సిపల్ శ్రీ కాళహస్తి మాట్లాడుతూ,రాజ్యాంగాన్ని రచించుకొని నేటికి 75 సంవత్సర్లములు పూర్తికావొచ్చిందని,రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాలైన రోజు నవంబర్ 26 వ తేదీని రాజ్యాంగ దినోత్సవంతోపాటు జాతీయ న్యాయ దినోత్సవాన్ని కూడా జరుపుకొంటారని అన్నారు. బి. ర్.అంబేద్కర్, బాబు రాజేంద్రప్రసాద్ ఫోటోలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. సిబ్బంది, విద్యార్థులు




మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమిక హక్కులపైన స్కిట్ ప్రదర్శించారు. అనంతరం డైరెక్టర్, ప్రిన్సిపాల్ సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసారు .ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఎస్ వి, ప్రమోద్ రాజు జె బి పి, రఘుపతి, రాధ, శైలజ, గౌతమి,నాగమణి, ఏజి స్వామి, యోగేశ్వర్, చంద్ర శేఖర్,కుమారస్వామి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదగిరి శేఖర్ రావు ఎమ్మెల్సీగా గెలవాలని జ్ఞాన సరస్వతి ఆలయంలో ముడుపు

చొప్పదండి ప్రభాతవార్త



ట్రస్మా రాష్ట్ర నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న యాదగిరి శేఖర్ రావు ఎమ్మెల్సీ గెలవాలని చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ట్రస్మ రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి పలువురు కరస్పాండెంట్ ఆధ్వర్యంలో అమ్మవారికి ముడుపు కట్టారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ప్రత్యేక పూజ కార్యక్రమాలను అభిషేకాలను నిర్వహించి భక్తుల కోరిక మేరకు ముడుపు కట్టి అమ్మవారి సన్నిధానంలో ఉంచినారు ఈ సందర్భంగా భక్తులకు ఆశీర్వచనాలను తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు కరస్పాండెంట్లు పాల్గొన్నారు

## నాన్ బెయిలబుల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్న వారిని అరెస్ట్

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.



నాన్ బెయిలబుల్ వారెంట్ పెండింగ్‌లో ఉన్న వారిని అరెస్ట్ చేయడం జరుగుతుందని పెద్దపల్లి ఎస్ఐ జె.లక్ష్మణ రావు తెలిపారు. పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ ఆదేశాల మేరకు పెద్దపల్లి సబ్ డివిజన్‌లో వారెంట్ ఎగ్జిక్యూషన్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి కోర్టు జెఎఫ్‌సిఎం కోర్టు జారీ చేసి నాన్‌బెయిలబుల్ వారెంటీస్ అయిన మూలసాల గ్రామానికి చెందిన కొయ్యాడ చిరంజీవి, కొయ్యడ ఎల్లయ్య, గోదావరిఖని చెందిన గజ్జెల్లి అంజయ్య, కనుమల్ల స్వరూప, గజ్జెల్లి సతీష్‌లను పట్టుకొని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

## గుడి పేటలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్యాలప్రభాతవార్త** మల్యాల మండలం గుడి పేట నుండి మల్యాల వరకు రూ, కోటి 35 లక్షలతో నిర్మించ తలపెట్టిన పంచాయతీ రాజ్ రోడ్డు నిర్మాణం పనులకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమా ఢ్లు, శనిగరపు తిరుపతి, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, నక్క అనిల్, హరినాథ్,రామాంజనేయులు,పలువురుకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,



# మోడీ సర్కారు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కారు తీసుకు వచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కార్మిక సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మంగళవారం కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, రాష్ట్ర నాయకులు తోకల రమేష్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి దాముక లచ్చన్న, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఈసంపల్లి రాజేందర్ పాల్గొని మాట్లాడారు. రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తానని హామీ ఇచ్చి ప్రధాని అమలుకు పూనుకున్నాడని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు గుండెగా ఉన్న సింగరేణిని బహుళ జాతి సంస్థలకు వేలం ద్వారా అమ్మేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంవత్సరం గడుస్తున్న తాను ఇచ్చి హామీలు అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, రాజయ్య, కలవల రాయమల్లు, జూపాక రామచందర్, రాము, సమీర్, బాలకృష్ణ, తిరుపతి, శ్రీనివాస్, గణేష్, నరేష్, శివ, దీప, వరలక్ష్మి, రాజయ్య, అంజలి, రజియా, రమ, మహేశ్వరీ, వాణి, రజిత, భాగ్యలక్ష్మి, నర్సమ్మ తదితరులున్నారు.

# బహిరంగ చర్చకు రానందున క్షమాపణలు చెప్పాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె వన్ సిఎస్పిలో గత కొద్ది రోజుల క్రితం ఎఐటియుసి డిపార్ట్మెంట్ కమిటీ నాయకులపై ఆరోపణలు చేస్తూ కార్మికుల పేరుతో వేసి వాల్ పోస్టర్పై ఈ నెల 26 లోపు చేసి ఆరోపణలను నిరూపించాలని, బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి డిపార్ట్మెంట కమిటీ పేరుతో వేసి వాల్ పోస్టర్పై ఇంతర వకు ఎఐటియుసిపై చేసిన ఆరోపణలను నిరూపించనందున వారు కార్మికులకు, ఎఐటియుసికి క్షమాపణలు చెప్పాలని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఎస్పి వన్లో వేసి వాల్ పోస్టర్లో పేర్కొన్న ఆరోపణలు ఖండిస్తూ ఆయన మాట్లాడారు. భవిష్యత్లో నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఎఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మికుల సమక్షంలో ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, సోహెల్, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్, ఎం.ఎ.గౌస్, బుడిమె సమ్మయ్య, జానీమియా, కొత్వాల్ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రావుల పోశాలు, టి.వెంకట స్వామి, మద్దికుంట తిరుపతి, సమ్మక్క తదితరులున్నారు.

# సబ్బితం ఆలయానికి పూర్వపు చరిత్ర

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా**

**- సబ్బితం సీతారామాంజనేయ ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



సబ్బితం గ్రామంలోని ఆలయానికి పూర్వపు చరిత్ర ఉందని, ఇక్కడ విగ్రహాలు పక్కన ఊరు వారు తీసుకొని వెళ్తే, మళ్లీ తీసుకొని వచ్చి ప్రతిష్టించి ఆలయం నిర్మించడం జరిగిందని, ఇక్కడ శ్రీ సీతారామాంజనేయ స్వాములతో పాటు ఈశ్వరుడు, నవగ్రహాలను కూడా ప్రతిష్టించారని, సబ్బితం గ్రామానికి నమ్మకమైన ఆలయంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సబ్బితం సీతారామాంజనేయ ఆలయ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి వచ్చిన మంత్రి కొండా సురేఖకు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు మంత్రి, ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందజేశారు. సబ్బితంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని 50లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆలయాన్ని దేవాదాయ శాఖలో కలపాలని కోరిన మేరకు దేవాదాయ శాఖలో విలీనం చేసి అభివృద్ధికి నిధులు మంజూరు చేసే శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లిలో అనేక దేవాలయాలు ఉన్నాయని, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయానికి మంత్రిని తీసుకు వెళ్లి స్వామివారి దర్శనం చేయించి ఆలయ అభివృద్ధి గురించి చర్చించాలని భావించినప్పటికీ మంత్రి సబ్బితం గ్రామానికి రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# బద్ధి పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడిబియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.



# ఆర్జీ 2లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై అధికారులు, ఉద్యోగులతో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. నవంబర్ 26, 1949న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించిందని, జనవరి 26, 1950 నుంచి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, నవంబర్ 26న రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుక రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని జిఎం బి.వెంకటయ్య తెలిపారు. ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, అధికారుల సంఘం ప్రతినిధి నితిన్ కుమార్, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎంవిటిసి మెనేజర్ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఎస్ఇ పర్చేజ్ పందరీనాథ్, డివైపిఎం వేణుగోపాల్, వంశీధర్, సర్వే అధికారి ఫణీంద్ర, ఫారెస్ట్ అధికారి నవీన్ తదితరులున్నారు.

## వేములవాడ వార్త

# విద్యార్థులు న్యూనతా భావాన్ని వీడాలి

**- మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ప్రవీణ్**

చందుర్తి నవంబర్26 : ప్రభాతవార్త:



విద్యార్థులు న్యూనతా భావాన్ని విడనానాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ అన్నారు,చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతు విద్యార్థులు న్యూనతాభావాన్ని విడనాడాలని అన్నారు. సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా తల్లి దండ్రులతో, ఉపాధ్యాయులతో పంచుకోవాలని అన్నారు. సరైన సలహా, మార్గనిర్దేశనం చూనసిక సైర్యాన్ని పెంపొందిస్తుందన్నారు. మనస్సులో కల్గిన భాదను వ్యక్త పరచడం ద్వారా మానసిక స్వాంతాన కలుగుతుందని అన్నారు. టీనేజ్ లో హార్మోన్లలో మార్పులు వస్తాయని తెలుపుతూ వాటిని అర్థంచేసుకొని ముందుకు సాగలన్నారు, యోగ, క్రీడలు విద్యార్థులను మానసిక ఒత్తిడినుంచి దూరం చేస్తాయన్నారు, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు, ప్రతిరోజు పాటిటివ్ లైఫ్ స్టైల్ ను పాటిస్తే సమస్య పట్ల ఆందోళన వుండదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణ బిజెపి కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చిత్ర పటానికి బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహానుభావుల వల్ల ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని సాధించగలిగామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, దళిత మోర్చ నాయకులు మహేష్, బిజెపి నాయకులు హనుమాన్లు, సత్యం, రేగుల రాజ్కుమార్ తదితరులున్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు వరకు డబల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని ఖానాపూర్ పిడబ్ల్యుడి రోడ్ నుంచి ఎల్ మడుగు వరకు7కోట్లతో డబుల్ రోడ్డు శంకుస్థాప న చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు మంగళవారం మంత్రి మంథని లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని అన్నారు. మంథని పట్టణానికి త్వరలోనే బైపాస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. 7 కోట్లతో ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు డబల్ రోడ్డు నిర్మాణం పనులు నిర్ణీత సమయంలో జరిగేలా అధికారుల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన చదువు ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

**- ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన**

మంథనిరూరల్ ప్రభాతవార్త:

నేటి కాలంలో బాలికలకు చదువు ఎంతో ముఖ్యమైనదనీ, క్రమశిక్షణ తో కూడిన చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందనీ పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన అన్నారు. మంగళ వారం మంథనిలోని బాలికల జూనియర్ కళాశా లలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతు తల్లి తండ్రులు ఏంతో కష్టపడి పిల్లలను కళాశాలకు పంపిస్తున్నారనీ, వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగాలన్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్ దశ ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ఎవరి జీవితానికి వాళ్ళే బాధ్యులు అవుతారని, కేవలం చదువు వల్లనే కలలను సాకారం చేసుకునే అవకాశం ఉందన్నారు. అధ్యాపకుల సూచనలు పాటించి ఉత్తీర్ణత లో ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాలలో ఎన్టీపీసీ రోహిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దంత వైద్య



శిబిరంలో ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన పాల్గొని క్యాంపు నిర్వహిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. స్వయంగా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

## హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలి

**-ఆర్.జి3 జి.యం.**

రామగిరి ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని జి.యం. కార్యాలయ ఆవ రణలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా ఉద్యోగులందరూ రాజ్యాంగ ప్రవేశికను చదివారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్26 న ఆమోదించబడిన సందర్భంగా 2015 నుండి ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చారన్నారు. ప్రజలే పాలకులుగా రూపు దిద్దుకున్న మన భారత దేశానికి ఒక దశ, దిశ కల్పించడం కోసం రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహ రించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారిని మనం మరిచిపోలేమన్నారు. వారు దేశంలోని భిన్న నాగరికతలు, భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి, హక్కుల కోసమే కాకుండా, బాధ్యతలను కూడా తెలుసుకొని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామ చంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాసరావు, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.సుదర్శనం, కె.ఐలయ్య, బి.వి.సత్యనారాయణ, ఆర్. రాజేశ్వరి, అధికారులు కోల శ్రీనివాస్, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, రాజేశం, మతీన్ హుస్సైన్, విక్రమ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మేడిపల్లి శివారులో ప్రభుత్వ భూముల సర్వే

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి మేడిపల్లి శివారులో మంగళవారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. రామగిరి ఖిల్లా ప్రాంతంలో 39.38 ఎకరాల ప్రభుత్వ భూమి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు ఇవ్వాలనే ప్రతిపాదనల మేరకు సర్వే నిర్వహించారు. రెవెన్యూ, అటవీ శాఖ, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధికారులు ఈ ప్రాంతంలో భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రామగిరి తహసిల్దార్ బోర్కారి రామచంద్రరావు, ఇండస్ట్రియల్ మేనేజర్,జిల్లా సర్వేయర్ గణపతి,ఆర్.ఐ కే. మహేష్ బాబు,పోనగంటి సంపత్,మండల సర్వేయర్ నాగల్ల. రాధిక, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పసరగొండ. రంజిత,సెక్రటరీ గంగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే డేటా ఎంట్రీలు వేగవంతం చేయాలి

**-జడ్పీ సీఈఓ నరేందర్**

రామగిరి ప్రభాతవార్త:



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీలు వేగవంతం చేయాలని జడ్పీ సీఈఓ నరేందర్ కోరారు.ఈ మేరకు రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. రామగిరి మండలంలో ప్రభుత్వము సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే అంశాలపై సర్వే నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏన్యుమరేటర్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో రామగిరి మండలంలోని పూర్తి అయిన సర్వే ఫారంలను కంప్యూటర్ లో భద్రపరుస్తున్నారన్నారు.ఈ మేరకు గత నాలుగు రోజులుగా డేటా ఎంట్రీ పనులు వేగవంతంగా నడుస్తున్నాయని, మండలంలో సర్వే దాదాపుగా పూర్తికా వచ్చిందన్నారు.డోర్ లాక్ ఇల్లు మినహా అన్ని గృహాల సర్వే పూర్తి అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారాణి, ఎంపీ ఓ ఉమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని వార్త

## సర్వోన్నత పత్రం భారత రాజ్యాంగం

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్**


ముత్తారం, ప్రభాతవార్త.



దేశానికి దిశా నిర్దేశం చూపే, ప్రతి పౌరునికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం హామీ ఇచ్చే సర్వోన్నత పత్రం భారత రాజ్యాంగమని దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్లో 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలను మన జీవన విధానంలో కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## కూలీ, సిబ్బందికి సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనులు వినియోగించుకున్న కూలీ, గ్రామ పంచాయతీ సిబ్బందిని ఎంపిడిఓ సురేష్ మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనులు వినియోగించుకున్న కూలీ ఎండి.మున్న, గ్రామ పంచాయతీ సిబ్బంది తోట శంకర్, రాజ్‌కుమార్, రవీందర్, సారయ్యలకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ప్రభాకర్ తదితరులున్నారు.

## ఉద్యమకారుల మహాపాదయాత్రను విజయవంతం చేయండి

**- ఉద్యమకారుల మండల అధ్యక్షుడు బండారి సుధాకర్**

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహాపాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు కరీంనగర్ నుంచి వేములవాడ వరకు తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహాపాదయాత్ర నిర్వహిం చడం జరుగుతుందని, కరీంనగర్‌లోని అమరవీరుల స్థూపం వద్దనుంచి ఉదయం 11గంటలకు ఈ మహాపాదయాత్ర ప్రారంభమవుతుందని, అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామికి మొక్కులు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ముత్తారం మండలంలోని తొలి, మలి దశ ఉద్యమకారులు ఈ మహాపాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జ్యోతిబాపూలే గురుకులపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్, నవంబర్ 26 ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా రాయకల్ మండలం లోని



అల్లిపూర్ గ్రామంలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు ఆకస్మిక పర్యటన పాఠశాలలోని వంటశాల పరిశీలించారు కిచెన్ ( వంటశాల ) చూస్తుండగా క్వాంటిటీ లేని వంటలు నాణ్యత లోపం అన్నం ఉడకకా బియ్యం లాగా పెరుగు పప్పు సాంబారు క్వాంటిటి లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు అనంతరం విద్యార్థులతో మాట్లాడారు విద్యాతో పాటు అన్ని సౌకర్యాలు బాగున్నాయి మరుగుదొడ్ల సౌకర్యం బాగుంది అని తెలిపారుపప్పు సాంబారు నాణ్యత లేదు వారానికి 5 గుడ్లు ఇవ్వాల్సింది గత వారం రోజుల నుండి గుడ్లు ఇవ్వలేదు నిన్న గుడ్డు పెట్టారు అని విద్యార్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి తెలిపారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు విద్యార్థులతో మాట్లాడుతూ నేను కిచెన్ లో పరిశీలించి మీ దగ్గరకు వచ్చాను నేను చూశాను అని విద్యార్థులకు తెలిపారుటిఫిన్ ఎం ఇస్తున్నారు మాంసం గుడ్లు ఎన్ని సార్లు ఇస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు పిల్లలు ఈ నెలలో ఒకే సారి మాంసం ఇచ్చారు వారం క్రితం గుడ్డు ఇస్తే మళ్ళీ నిన్న ఇచ్చారు అని తెలిపారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు విద్యార్థులతో మెను ప్రకారం వారానికి 2 సార్లు మాంసం 5 సార్లు గుడ్లు ఇవ్వాలి మీకు ఇస్తున్నార అని అడిగారు విద్యార్థులు ఇవ్వడం లేదు అని చెప్పడంతో కాంట్రాక్టర్ మరియు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు...ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పిల్లకు భోజనానికి డబ్బు వెచ్చిస్తుంటే దానిలో మీరు కొరత పెడుతున్నారు పాల నుండి పెడితే ఏది పిల్లకు సరైన క్వాంటిటి క్వాలిటీ అందించడం లేదు జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తానని విద్యార్థులకు తెలిపారు సమస్య తెలుసుకొని పాఠశాలలో పర్యటించి మా సమస్యని పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపార్రు. జీవన్ రెడ్డి వెంట అల్లీపూరు తాజామాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి నాయకులు వెంకటేష్ మహేందర్ లు వున్నారు

## రైతు,ప్రజా వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి

**జూలపల్లి,ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలు విరమించు కోవాలని జూలపల్లి తహసిల్దార్ స్వర్ణలత కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని కార్పోరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వావలంభ నను తాకట్టు పెడుతున్నది.నిత్యం స్వదేశీ జపం చేస్తూ,విదేశి సంస్థలకు సాగిల పడుతుంది,మన జాతీయ సహజ వనరులు, సంపదను లూటీ చేస్తున్నది,లేబర్ కోడ్లను నోటిపై చేయడం,భారత న్యాయ సంహిత 2023 (బిఎన్ఎస్) అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్లాన్ ద్వారా కార్పోరేట్ పెట్టుబడిదారులకు,బడా వ్యాపారస్తులకు,ఆర్థిక వెసులుబాటు కల్పించే చర్యలను వేగవంతం చేసిందని అన్నారు.దేశవ్యాప్తంగా మైనారిటి మతస్తుల మీద మూక దాడులకు దిగడం ద్వారా ఆర్ఎస్ఎస్ దాని హిందుత్వ మత శక్తులు తమ మత విద్వేశ ఎజెండాను అమానుషంగా



కొనసాగిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వైద్య సంపత్ కుమార్, బానయ్య, నర్సింగ్గం,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీబిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

**- డాక్టర్ సంజనీస్ కుమార్**

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:**



టీబి ని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ఆ వ్యాధిని పూర్తిస్థాయిలో అరికట్ట వచ్చని డాక్టర్ సంజనీష్ కుమారు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి ఛాంపియన్ ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్, కూనారం, ఓదెల, కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీబీ వ్యాధిని జయించిన ఛాంపియన్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ సంజనీస్ మాట్లాడుతూ టీబి అంటువ్యాదని, ప్రారంభ దశలోనే దగ్గు తెమడ, జ్వరం, బరువు తగ్గడం తదితర లక్షణాలు ఉంటే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వెంటనే తెమడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలు మందులు ఉచితంగా ఇవ్వ బడును అన్నారు. సక్రమంగా మందులు వాడి ఎలాంటి భయాందోళనలు లేకుండా పౌష్టికాహారం తీసుకుంటే పూర్తిగా వ్యాధి తగ్గిపోతుంది అన్నారు. అనంతరం టీబీ వ్యాధి తగ్గిన వారి వివరాలను డాక్టర్లకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, టీబి నోడల్ నిర్వాకులు శ్రీనివాస్, వైద్య సిబ్బంది శ్రీనివాసు వినీత్, సుధాకర్, లక్ష్మణ్, టీవీ సూపర్వైజర్ శ్రీనివాస్. నోడల్ ఇండియా జిల్లా అడ్వైజర్లు కే, ప్రభాకర్, సిహెచ్ వాసవచారి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఓదెల ప్రభాతవార్త :**



ఓదెల మండలంలో ఇందుర్తి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 75 వ భారత రాజ్యాంగ రూప శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జెట్టి రాధా అన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ గారి గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని, విద్యార్థులకు తెలుపుతూ చిన్నారుల అభినయంతో పాఠశాలలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పాఠశాల బీలీ ఠి. రాధ మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించారు.

## విప్పు అడ్లూరి లక్ష్మణకుమార్ చేతుల మీదుగా అంగన్వాడి భవన నిర్మాణ శంకుస్థాపన

**బుగ్గారం,నవంబర్ 26 ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత్ రావు పేట గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వము పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరు కాబడి బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో 12లక్ష రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు... అనంతరం అంగన్వాడిల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు యూనిఫాం లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన నాయకులు

**తంగళ్ళపల్లి,నంబర్ 26,ప్రభాత వార్త:** తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూరు గ్రామానికి చెందిన ధార వేణి ఎల్లయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా గ్రామ మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు జూపెల్లి రాజేశ్వర్ రావ్ ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు మేలు చేకూరు తుంద న్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం ముఖ్యమంత్రి సహాయనిధి తో పేద ప్రజ లకు దొరుకుతుందన్నారు. లబ్ధిదారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు..



## ఉచిత నేత్ర వైద్య శిబిరములో పాల్గొన్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్, నవంబర్ ప్రభాతవార్త:**



ఉచిత నేత్ర వైద్య శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు రాయికల్ మండలం అల్లిపూ ర్ గ్రామంలో తంగెళ్ల రమేష్ గారి ఆధ్వర్యంలో వినోద్ కుమార్ గారి అధ్యక్షతన లయన్స్ క్లబ్ ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించగా కిష్టంపేట్ సింగరావుపేట్ అల్లిపూర్ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ వయసు పై బడిన తర్వాత కంటి చూపు ప్రధానం అన్నారు ప్రభుత్వ పరంగా కాకుండా ఆర్గనైజేషన్ ద్వారా లయన్స్ క్లబ్ వారు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించి సేవలు అందించడం అభినందనియం ఇలాంటి సేవలు ఇంకా అందించాలని తాటిపాముల వినోద్ కుమార్ గారిని అభినందించారు బీర్పూర్ సారంగపూర్ మండలాలో కూడా ఉచిత వైద్య నేత్ర శిబిరాలను నిర్వహించాలి అని వినోద్ కుమార్ గారికి సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు కోరారు

## నూతన నర్సరీ ప్రారంభం

**తంగళ్ళపల్లి,నవంబర్ 26,ప్రభాత వార్త:**



తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లె గ్రా మంలో నూతన నర్స రీని గ్రామ స్తులు ప్రారంభిం చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాణ్యమైన మొక్కలను నర్స రీలో నాటాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మిరల శ్రీనివాస్ యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**ప్రభాతవార్త ఎలిగేడు:**



భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగంపై కనీస అవగాహన ఉండాలని రాముల పల్లె పంచాయతీ కార్యదర్శి రాచర్ల హరిబాబు అన్నారు మంగళవారం ఎలిగేడు మండలం రాముల పల్లె గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమృత సరోవర్ ట్యాంకు వద్ద పారిశుద్ధ కార్మికులు ఉపాధి హామీ కూలీలకు రాజ్యాంగ ప్రాదేశిక ప్రతిజ్ఞ చేపించి గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు ఉపాధ్యాయ మి కూలీలు పాల్గొన్నారు

# వసతుల కల్పన లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**మెటుపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, భోజనం, తదితర వసతుల కల్పన లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మెటుపల్లి పట్టణంలోని ఆరపేటలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూం ను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు అందించే భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తులను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ప్రిన్సిపాల్ ని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల నిర్వహణలో కాని , భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

## 22,494 మంది రైతు ఖాతాల్లో 301.98 కోట్ల డబ్బులు జమ

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వానాకాలం 2024-25 సీజన్‌కు సంబంధించి జగిత్యాల జిల్లా నందు ఇప్పటి వరకు 430 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ధ్వారా 168695.540 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 29229 రైతుల దగ్గర నుండి కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో దొడ్డు రకం ధాన్యం 168651.540 మెట్రిక్ టన్నులు కాగా సన్నరకం 1155.20 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు 301.89 కోట్ల రూపాయలను 22494 రైతుల బ్యాంకు ఖాతాల నందు జమ చేయడం జరిగింది. 1 కోటీ 79 లక్షల రూపాయలను సన్నరకం ధాన్యం సంబంధించిన బోనస్ డబ్బులు క్వింటాల్‌కు 500 రూపాయల ప్రకారం రైతుల బ్యాంకు ఖాతాల నందు జమ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లాలోని అందరు క్షేత్రస్థాయి సిబ్బంది వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

# రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగానికి సంబంధించిన ప్రతిజ్ఞను సిబ్బంది, అధికారులతో జిల్లా కలెక్టర్ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్రిటీష్ వారు 200 కు పైగా సంవత్సరాలు భారతదేశాన్ని పాలించిన తరువాత మనకు స్వాతంత్రం లభించిందని, మన రాజ్యాంగం రచించడానికి కమిటి ఎర్పాటు చేసి రెండు సంవత్సరాల పాటు చర్చించి 1949 నవంబర్ 26,న తుది రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారతదేశానికి గొప్ప రాజ్యాంగం ను అందించారని రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయనిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారని అన్నారు. 2సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. శ్రీనివాసా చారి, డి.పి.ఆర్.ఓ.వి.శ్రీధర్, ఉపాది కల్పనాధికారి రాఘవేందర్, మున్సిపల్ కమిషనర్ లావణ్య, కలెక్టరేట్ ఏ.ఓ.రామ్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జావేద్ అహ్మద్, శ్రీకాంత్, పుష్పాలత, షరీఫ్, వేణు, ప్రవీణ్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల హస్తకళలను ప్రోత్సహించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ పాఠశాలల్లో, కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో విద్యార్థులు తయారు చేస్తున్న హస్తకళ వస్తువులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. మెప్మా, ఐకెపి, మహిళా ప్రాంగణం, కేజీబీవీ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులు తయారు చేసే హస్తకళల పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసిన హస్తకళలకు సంబంధించిన ఎగ్జిబిషన్ ని త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు అందమైన కళాకృతులను తయారు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తయారు చేసే జ్యువెలరీ, డెకరేషన్ వస్తువులు, డోర్ మ్యాట్లు, కాగితంతో తయారు చేసే కళాకృతులు ఆకట్టుకుంటున్నాయని అన్నారు. వీటిని మార్కెటింగ్ చేసేందుకు ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. దీనివల్ల విద్యార్థులకు భవిష్యత్తులో వస్తువుల ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి విషయాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డిసి స్వరూప రాణి, మహిళా ప్రాంగణం మేనేజర్ సుధారాణి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, డీ.ఎం.సీ శ్రీవాణి పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## విద్యార్థులు న్యూనతా భావాన్ని వీడాలి

**మానసిక వైద్యనిపుణులు డాక్టర్ ప్రవీణ్**

చందుర్తి నవంబర్26 ప్రభాతవార్త:



విద్యార్థులు న్యూనతా భావాన్ని విడనానాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ అన్నారు,చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతు విద్యార్థులు న్యూనతాభావాన్ని విడనాడాలని అన్నారు. సమస్య ఎదురైనప్పుడు ధైర్యంగా తల్లి దండ్రులతో, ఉపాధ్యాయులతో పంచుకోవాలని అన్నారు. సరైన సలహా, మార్గనిర్దేశనం చూసనిక సైర్యాన్ని పెంపొందిస్తుందన్నారు. మనస్సు లో కల్గిన బాధను వ్యక్త పరచడం ద్వారా మానసిక స్వాంతాన కలుగుతుందని అన్నారు. టీనేజ్ లో హార్మోన్లలో మా ర్పులు వస్తాయని తెలుపుతూ వాటిని అర్థంచేసుకొని ముందుకు సాగలన్నారు, యోగ, క్రీడలు విద్యార్థులను మానసిక ఒత్తిడినుంచి దూరం చేస్తాయన్నారు, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలన్నారు, ప్రతిరోజు పాటిటివ్ లైఫ్ స్టైల్ ను పాటిస్తే సమస్య పట్ల ఆందోళన వుండదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కోసం ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి, నవంబర్ 26: ప్రభాతవార్త :



గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రజా పాలన విజయోత్స వాల పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మూడపల్లి గ్రామంలో 80 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి హై స్కూల్ మధ్యలో హై లెవెల్ మంతెన నిర్మాణానికి, సనుగుల మాకు ఎల్లమ్మ గుడి నుండి గంగిరెడ్డుల కాలనీ వరకు కోటి రూపాయలతో రోడ్డు నిర్మాణానికి, మర్రిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పనులలో భాగంగా పౌల్ట్రీ ఫామ్ నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మూడపల్లి గ్రామంలో వర్షాల వల్ల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంతో సమస్య తీరుతుందని అన్నారు. గతంలో సనుగుల గ్రామంలో రోడ్డు సరిగ్గా లేక ప్రజలు ఇబ్బంది పడ్డారని ఎన్నికల సమయంలో గంగిరెడ్డుల కాలనీకి రోడ్డు నిర్మాణం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చామన్నారు. మధ్యతరగతి భావజాలం ఉన్న వారి చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ బ్రోచర్లో గోవిందరాజుల స్వామి వారి ఆలయాన్ని చేర్చుతామన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారన్నారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి, మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి,నాయకులు బొజ్జ మల్లేశం, మున్కు ముకుంద రెడ్డి, అంచరాంరెడ్డి, ఎనగంటి శంకర్, ఎగోలాపు శ్రీనివాస్,నాగిరెడ్డి,బొల్లిపెల్లి చిరంజీవి,సురేందర్ రావు, బండారి శేఖర్,సంటి ఏసుదాస్,పులి సత్యం,గోట్టె ప్రభాకర్, బాబాల రవీందర్ రెడ్డి, పుల్కం మోహన్,గోలి తిరుపతి, ధర్మపురి శ్రీనివాస్, దూది శ్రీనివాసరెడ్డి, సంతపురి బాలకృష్ణ,ఏగోళం శ్రీనివాస్, ఇందూరి మధు, రామిని సాయి కృష్ణ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.మన ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా ముందుకు. 1 కోటి 50 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు బీటీ రోడ్డు నిర్మాణనికి,62 లక్షలతో రామకృష్ణాపూర్ పల్లె వద్ద కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు,మహిళలు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు. రామకృష్ణాపూర్ పల్లె ప్రజల చిరకాల కోరిక నేడు నెరవేరింది. వర్ష కాలం వచ్చిందంటే చాలా ఇబ్బందులు పేడేవారు.గత ప్రభుత్వ హయాంలో నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కనీసం పట్టించుకునే పాపాన పోలేదు. ఇచ్చిన మాట ప్రకారం నేడు భూమి పూజ నిర్వహించాం. మధ్య తరగతి భావజాలం ఉన్నవారి చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని అనడానికి ఇదే నిదర్శనం. ఎన్నికల ముందు మీకు ఇచ్చిన మాట ప్రకారం మీలో ఒకడిగా ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా ఉంటూ మీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు పోతున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. 11 నెలలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటున్న.మంగళవారం రోజున వేములవాడ నియోజకవర్గంలో శంకుస్థాపన జాతర జరుగుతుంది. 13 పనులకు 13 కోట్ల 40 లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన నిర్వహించడం జరుగుతుంది. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసుకొస్తున్నాం. ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు 10 లక్షల ఆరోగ్యశ్రీ పెంపు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసాం. రుద్రంగి గ్రామంలో పుట్టిన వాడిగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తా. మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండల కేంద్రంలో 42 కోట్లతో ఏటీసీ సెంటర్ శంకుస్థాపన చేశారు. ఏటీసీ ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు నైపుణ్యం పెంపొందించుకొని వారి బంగారు భవిష్యత్తుకు ఎంతో తోడ్పడుతుంది.ఈ కార్యక్రమంలో పీఆర్ ఈఈ భూమేష్, డీఈ పవనకుమారి, ఎంపీడీఓ నటరాజ్, ఎఈ మనోహర్, డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు సామ మోహన్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, యాదయ్య, అబిలాష్, లచ్చిరెడ్డి, లింగం, నర్సి రెడ్డి, లచ్చిరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్, భూమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన మండల విద్యాధికారికి సన్మానం

చందుర్తి,నవంబర్ 26: ప్రభాతవార్త :



చందుర్తి రుద్రంగి మండలాలకు మండల విద్యాధికారిగా పనిచేసి ఇటీవలే బదిలీపై వెళ్లిన శ్రీనివాస దీక్షితులును మంగళవారం మండల విద్య వనరుల కేంద్రంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ చందుర్తి మండల విద్యాధికారిగా పనిచేసి ప్రజల మన్ననలు పొందడం మరువలేనిది అన్నారు,ప్రతి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే పాఠశాల అభివృద్ధి చెందుతుందని, ఇలా అన్ని పాఠశాలలు అభివృద్ధి చెందినప్పుడే మండలానికి మంచి పేరు లభిస్తుందని, అలాంటి పేరు మన చందుర్తి మండలానికి రావడం చాలా సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ఇలానే పనిచేసి చందుర్తి, రుద్రంగి మండలాలను జిల్లాలోని మొదటి స్థానాల్లో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల విద్యాధికారి వినయ కుమార్, రుద్రంగి మండల విద్యాధికారి శ్రీ రామకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**అడువాల జ్యోతి లక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమమును పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినదని మున్సిపల్ చైర్ పర్సన్ గారు తెలిపారు. పట్టణ అత్యవసర పనులు అయిన త్రాగు నీరు, పారిశుద్యం, వీధి దీపాలు సమస్యలను వెనువెంటనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ( 3 ) వినతులతో పాటు ( 5) ప్రజా వాణి వినతులు వచ్చాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని వీటిని సత్వరమే పరిష్కరిం చుటకు సంబందిత అధికారులకు ఆదేశములు జారీ చేయడం జరిగినదని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సింగరేణి సిఅండ్ఎండితో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి కార్మికుల సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఐఎన్‌టియుసి ఆర్జీ 3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, సెంట్రల్ కార్యదర్శి గడ్డం తిరుపతి అన్నారు. ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో యూనియన్ గేట్ మీటింగ్ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇప్పటికే చేసిన వాగ్దానాలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టించడం, డిపెండెంట్స్ 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు పరిమితి పెంచడం, కాంట్రాక్టు కార్మికులకు 5వేల బోనస్ ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా కార్మికులకు రెండు గుంటల స్థలం, ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయించే పనుల్లో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.శ్రీనివాస రావు, ప్రభాకర్ రెడ్డి, సదానందం, తుంగపిండి ఆనంద్, టి.ప్రవీణ్ రెడ్డి, రాచర్ల విజయ్, పాస్తారి రాజన్న, తిరుమలేష్, రఘు, సతీష్, జహీర్, సంపత్, రమేష్, శంకర్ తదితరులున్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




యైటింక్లయిన్‌కాలనీలోని సెయింట్ జాన్స్ చర్చ్ ఆవరణలో ప్రొటెస్టెంట్ సెక్రెటరీ బి.పూర్ణాకర్ రెవరెండ్ కె.బ్యులా వాట్సన్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలను ముందస్తుగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్‌బ్యూలా వాట్సన్ క్రీస్తు జననం విశిష్ఠత గురించి వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్యాంప్ ఫైర్, ప్రత్యేక కీర్తనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రూప్ చైర్మన్ కె.వాట్సన్, డి.అబ్రహ్యాం, జి.దేవసహాయం, బి.జ్యోతి, సిహెచ్.దయాకర్, కె.సుహాసిని, బి.సామ్యూల్ రాజ్, కాలనీ క్రైస్తవ మహిళలు తదితరులున్నారు.

## రాజ్యాంగంతో అందరికీ సమ న్యాయం, హక్కులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాజ్యాంగంతో అందరికీ సమ న్యాయం, సమాన హక్కులు లభించేలా మూడు సంవత్సరాలు శ్రమించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని తయారు చేశారని గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వెంకట సచిన్ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వెంకట సచిన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ పరిరక్షణ దేశ ప్రజలుగా మనందరిపై ఉందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పులిపాక ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొటం సతీష్, నాయకులు గిసిక ప్రకాష్, మహేందర్, వరలక్ష్మి, సీనియర్, జూనియర్ న్యాయవాదులున్నారు.

## మహా పాదయాత్రకు తరలిరండి

ప్రభాతవార్త ఎలిగేడు:

తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో చేపట్టనున్న మహా పాదయాత్రకు ఎలిగేడు మండలం నుండి తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర నాయకుడు బింగి రాజు అన్నారు బుధవారం సుల్తానాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి వేములవాడ వరకు మహా పాదయాత్ర ఉంటుందని ఉద్యమకారులు ఒక డ్రెస్సు దుప్పటి తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరేనందుకు రాజరాజేశ్వర స్వామిని మొక్కుకోవడం జరుగుతుందన్నారు

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీలో మున్సిపల్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి, జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌరస్తాలో ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటి చైర్మన్ గా భారత రాజ్యాంగం రచించి భారతదేశంకు దిక్సూచి చూపిన మహోన్నతమైన వ్యక్తి అని, వారి కృషి మహోన్నతమైందన్నారు. ఈ కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, సాయిని రవి, దొంగల భాస్కర్, తిరుపతి, శ్రీనివాస్, గుల్లి జపాన్, మండల ఎస్సి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సజ్జత్ మొహమ్మద్, కోడిగుడ్డు మొగిలయ్య, శ్రీనివాస్, కౌన్సిలర్ నరేష్ గౌడ్, మొలుగూరి సతీష్, దిలీప్, ఐలయ్య, దళిత నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రజాపాలన విజయోత్సవాలు మంగళవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని పలు గ్రామాలలో ఉపాధిహామి పనుల వద్ద పనుల జాతర నిర్వహించారు. మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎల్లారెడ్డికి పశువుల పాక నిర్మాణానికి రూ. 70వేలు మంజూరు కాగా అధికారులు భూమిపూజ నిర్వహించారు. ఉపాధిహామి పథకం నందు మంచిగా పనిచేసిన శంకరయ్యను ఈ సందర్భంగా సన్మానించారు. అదేవిధంగా 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్లీడ్జ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అనుముల రాజేందర్, ఎంపీఓ రాజశ్వేర్‌గౌడ్, ఎపీఓ ఆరుణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, పీల్డ్ అసీస్టెంట్ శంకర్‌లతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పీల్డ్ అసీస్టెంట్స్ ఉపాధిహామి కూలీలు ఆయా పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రత్యామ్యాయ పంటల సాగుపై మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంభీరావుపేట మండలం నర్మాల రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్, ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. యాసంగి పంటల సాగు ప్రణాళిక మరిపంటకు బదులుగా రైతులు సాగుచేసే ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించారు. వరి పంట అవశేషాలను కాల్చడం ద్వారా జరిగే నష్టాలను వ్యవసాయాధికారి రైతులకు వివరించారు. ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు గుర్తింపు ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఫెర్టిలైజర్స్ డీలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల ధర్మారం మాజీ సర్పంచ్‌కు పరామర్శ

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్ల ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి కాలు ఇన్పెక్షన్‌తో బాధపడుతూ ఉండగా వారిని వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వారి వెంట నాయకులు నారపాక రమేష్,పర్వతం రవి,శ్రీనివాసరావు,మారుతి, రామకృష్ణ,గంగాధర్, హరీష్, వినోద్,నాయకులు తదితరులున్నారు.

## ఖతార్‌లో తన భర్త కనిపించడం లేదని

### హైదరాబాద్ ప్రవాసి ప్రజావాణిలో భార్య ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భార్య,తల్లి నుంచి ఖతార్‌కు రూ.5 లక్షలు తెప్పించుకొని ఆరు నెలల ఆచూకీ తెలియడం లేదని హైదరాబాద్ ప్రవాసి ప్రజావాణిలో భార్య పిర్యాదు చేశారు.ఖతార్‌లో పనిచేస్తూ జాడ తెలియకుండా పోయిన తన భర్త రాసూరి రాజేంధర్ ఆచూకీ కనిపెట్టాలని అతని భర్త సునీత మంగళవారం హైదరాబాద్‌లో ప్రవాసీ ప్రజావాణిలో సీనియర్ ఐఎఎస్ అధికారిణి ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్‌కు విజ్ఞప్తి చేశారు.ఆమె వెంట కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఉన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్‌కు చెందిన రాసూరి రాజేంధర్ ఖతార్‌లో తన ఉద్యోగం పోయిందని,మాల్టా దేశానికి వెళ్లడానికి రూ.5 లక్షలు కావాలని తల్లిని,భార్యను కోరగా వారు అప్పుజేసి ఇండియా నుంచి ఖతార్‌కు సొమ్ము బదిలీ చేశారు.డబ్బు ముట్టిన తర్వాత ఫోన్ స్విచాఫ్ చేసుకున్నాడని,గత ఆరు నెలలుగా జాడ తెలియడం లేదని ఖతార్‌లో ఉన్నాడా? ఇండియాలో ఉన్నాడా? వెతికి పెట్టాలని ఆమె కోరింది.పోలీసుల ద్వారా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయించాలని జగిత్యాల జిల్లా స్త్రీశిశు సంక్షేమ అధికారి నరేష్‌ను దివ్యా దేవరాజన్ ఆదేశించారు.

## ఉపాధ్యాయుని సస్పెన్షన్ సబబు కాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మధ్యాహ్న భోజన నిర్వహణలో ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సబబు కాదని,భేషరతుగా సస్పెన్షన్ ఎత్తివేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్,కలెక్టర్‌ను కోరారు.మంగళవారం మల్యాల మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.అనంతరం వివిధ పాఠశాలలు జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని,ఎన్నో ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వ వాళ్ల సమస్యలు పరిష్కరించకుండా ఉపాధ్యాయులని మాత్రమే బాధ్యులుగా చేస్తూ బోధనేతర పనికి శిక్ష వేయడం అన్యాయం అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లిస్తే నాణ్యమైన భోజనం పేద విద్యార్థులకు అందుతుందన్నారు.ఉపాధ్యాయులను భోజనానికి కాకుండా బోధనకు పరిమితం చేయాలని,మధ్యాహ్న భోజన నిర్వహణలో ఉపాధ్యాయులను తప్పించి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పూర్తిగా అప్పగించాలని తమిళనాడు తరహాలో ప్రత్యేక ఏజెన్సీల ద్వారా నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండేరి గంగాధర్,గుర్రం తిరుపతిరెడ్డి,గుండెల నరేష్ తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన కుటుంబ నియంత్రణ శిబిరం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని జైశెట్టి రాంవెల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం అయిందని జిల్లా వైద్యాధికారి.డా.కె.ప్రమోద్ కుమార్ తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ యాకూబ్‌పాషా ఎన్‌ఎస్‌వి సర్జన్‌గా పాల్గొని 36 మందికి పిల్లలు కాకుండా వేసెక్టమి ఆపరేషన్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు.లబ్దిదారులు ఎక్కువగా వస్తున్నందున మరిన్ని కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగిన తర్వాత వెంటనే వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకున్నట్లయితే చిన్న కుటుంబం చీకూ చింతలేని కుటుంబంగా మెలగొచ్చని ఆర్థికంగా ఎదగవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాతాశిశు సంరక్షణ,కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డా.జైపాల్‌రెడ్డి,ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్,ప్రోగ్రాం ఆఫీసర్లు ఎ.శ్రీనివాస్,వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల చెల్లింపులు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో మంగళవారం రోజున ధరూర్ అంబారిపేట తిప్పన్నపేట గోపాల్‌రావుపేట రూరల్ మండలంలో అంతర్గామ తాటిపల్లి గ్రామాల్లో ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోళ్ల ప్రక్రియ టాబ్ డేటా ఎంట్రీ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా సెర్ప్ ఫైనాన్స్ డిపిఎం విజయ భారతి ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కొనుగోళ్ల మిల్లులు అన్లోడింగ్ గన్ని సంచులు తదితర అంశాలను వెంట వెంటనే కేంద్రంలో ఉండే టాబ్ ఆపరేటర్‌లో నమోదు చేయాలని మిల్లు వద్ద ఆన్లోడ్ అవ్వగానే ఆ మిల్లు నుండి ట్రక్ షీట్ తెచ్చుకొని ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని తద్వారా రైతులను వెంటనే డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయని అధికారులను ఆదేశించారు.ఇప్పటి వరకు జగిత్యాల రూరల్ మండలంలో 18 ఐకెపి కేంద్రాల ద్వారా 738 మంది రైతుల నుండి 39040 క్వింటాళ్లు అర్బన్ మండలంలోని 5 కేంద్రాల ద్వారా 200 రైతుల నుండి 11058 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని ఎపియం వి.గంగాధర్ అన్నారు.వ్యవసాయ శాఖ పరిశీలన అధికారులు నాగరాజ్,శ్రీనివాస్‌లు,ఆయా కేంద్రాల సిబ్బంది కమిటీ సభ్యులు,రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యానికి మూలస్తంభం రాజ్యాంగం

### సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యాంగమే మూల స్తంభం కాగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో భారత రాజ్యాంగ 76వ వార్షికోత్సవం వేడుకలను నిర్వహించారు.ఈ సందర్బగా తహశీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తూజాతీయ ఐక్యత సమగ్రతకు పెద్దపీట వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,ఎండి యాకూబ్,పి.అశోక్‌రావు,సింగం గంగాదర్,కండ్లే గంగాధర్,కరుణ, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్ గా చెల్పూరి రాములు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

వరంగల్ రైతు సంఘం కార్యాలయంలో నవంబర్ 25న జరిగిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్ గా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం అంశాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి రాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడు శోభన్ పాల్గొన్నారు. రాష్ట్ర కో కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ కి, మూడు శోభన్ కి, వివిధ జిల్లాల పత్తి రైతులకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అండర్ - 17 సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో సాకేత విద్యార్థుల ప్రతిభ

కమలాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని సాకేత హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. మెదక్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన సాకేత హైస్కూల్ విద్యార్థులు నవంబర్ 24న మెదక్ జిల్లాలో, స్కూల్ గేమ్స్ అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలలో సాకేత స్కూల్ విద్యార్థులు పాల్గొని పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎనిదవ తరగతికి చెందిన జి. అశ్వాన్, కె. మోక్షజ్ఞ, షణ్ముఖ సాయి, ఎం. విష్ణువర్ధన్ ఎంపికైన సందర్భంగా అభినందించారు. కాగా విద్యార్థులను, కోచ్ వీరు, మనోజ్ లను పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఉపాధీ హామీ కూలీలకు సన్మానం

కమలాపూర్, ప్రభాత వార్త:

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కమలాపూర్ మండలంలోని ఉప్పల్, నేరెళ్ళ, గూడూరు, గుండెడు, మర్రిపల్లి గూడెం గ్రామపంచాయతీలలో అమృత్ సరోవర్ చెరువుల వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రజల సమక్షంలో మండల పంచాయతీ అధికారి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ చెరువుల వద్ద ఈ ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ రోజులు ఉపాధీ హామీలో పనిచేసినటువంటి కూలీలను, పారిశుద్ధ్యం మంచిగా నిర్వహించినటువంటి మల్టీ పర్పస్ వర్కర్లను, మంచిగా ప్లాంటేషన్ నిర్వహించిన వాచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజల సమక్షంలో మండల పంచాయతీ అధికారి రవి ప్రసంగించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధీ హామీ సిబ్బంది, ఉపాధీ హామీ కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకోని హన్మకొండ జిల్లా మహాత్మ జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తాడూరి రవీందర్, ఎన్‌సిసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నిర్వహించిన పార్లమెంట్ లో విద్యార్థులు పాల్గొని ప్రస్తుత సమాజంలో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఏ విధంగా పార్లమెంట్ లో పాల్గొని సమావేశాలు నిర్వహిస్తారో అదే విధంగా నిర్వహించడంతో అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్, డాక్టర్ రవీందర్ తాడూరి మాట్లాడుతూ... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన తన తయారు చేసిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదవాలని, రాజ్యాంగంలోని చట్టాలను, బాధ్యతలను హక్కులను తెలుసుకోవాలని అన్నారు. చక్కటి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటిపి మంగా, టిడబ్ల్యూ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భూమి పూజ

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ప్రజాపాలన విజయోత్సవాలు సందర్బంగా పంచాయతీ దినోత్సవంలో భాగంగా బీర్‌పూర్ మండలంలో ఇటీవల ఎమ్మెల్యే కృషితో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడ్డ నరసింహులపల్లి ఇందిరానగర్ గ్రామం (మొదటి ఎస్సీ గ్రామం)లో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు.అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం సామూహిక ప్రతిజ్ఞలో పాల్గొని,గ్రామ పంచాయతీ కార్మికులను సత్కరించారు.

## నిప్పు పెడితే..ముప్పే

**-సందీప్, వ్యవసాయ శాఖాధికారి, కొనరావుపేట**

కోనరావుపేట ప్రభాతవార్త:



వరి పంట కోత అనంతరం పంట అవశేషాలకు నిప్పు పెట్టితే.. పర్యావరణానికి ముప్పేనని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. పంట అవశేషాలు తగలబెట్టడం వల్ల ఉత్పత్తి అయ్యే భూమిలోకి వేడి సుమారు సెంటీమీటర్ లోతు వరకు స్ర్తీ వ్యాపిస్తుంది. దీనివల్ల భూమి ఉష్ణోగ్రత : 33.8 డిగ్రీల నుంచి 42.2 డిగ్రీల వరకు పెరిగి, భూమిపై ఉండే పొరల్లో తేమ ది ఆవిరైపోవడంతో పాటు, ఉపయోగకరమైన బ్యాక్టీరియా శిలీంద్రాలు నశించిపోయి భూమి సారం, సేంద్రియ నాణ్యత దెబ్బతింటుంది. వరి పంట అవశేషాలను నేలలో కలియ దున్నడం వల్ల ఎకరానికి సుమారు టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు 2 శాతంవరి గడ్డిని కోసి గడ్డి వాములు గా దాచుకొని పశు వులకు మేతగా వాడుకునేవారు. కూలీల కొరత, హార్వెస్టర్ వినియోగం పెరగడంతో.. పైపైనే వరి గడ్డిని కోయడం వలన గడ్డి కట్టలు కట్టేందుకు పనికి రాకుండా పోతున్నాయి. గడ్డిని వదిలి వేసి తర్వాత పంట వేసుకు నేందుకు పంట అవశేషాలను రైతులు కాల్చడం చేస్తు న్నారు. దీంతో వరి పంట కోత అనంతరం పంట అవ శేషాలకు నిప్పు పెడితే.. భూమితో పాటు పర్యావర ణానికి ముప్పేనని వ్యవసాయ శాఖ అధికా రులు హెచ్చరిస్తున్నారు.యూరియా, 4 శాతం పాస్పరస్ అదనంగా లభిస్తుంది. సేంద్రియ ఎరువుగా ఉపయోగపడి సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం పెరుగుతాయి. ఒకసారి పంట అవశేషాలను కాల్చితే వ్యవసాయం 20 ఏళ్లు వెనుకబడినట్లేనని, మట్టిలో కోటాను కోట్ల సూక్ష్మ జీవులు, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు మృత్యువాత పడుతాయని అధికారులు సూచించారు.కలియదున్నితే భూమి సారవంతంవరిపంట అవశేషాలను రోటవేటర్ తో కలియ దున్నడం వల్ల చిన్న చిన్న ముక్కలుగా మారుతోంది. రెండు బస్తాల సూపర్ ఫాస్పేట్ వేసి దున్నితే భూమి సారవంతంగా మారుతుంది. దీంతో సుమారు 10 ట్రాక్టర్ల మట్టి వేసినట్లు అవుతుంది. ఎకరాకు భూసారం పెరిగి పంట దిగుబడి పెరుగుతుంది. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాల పై రైతుల అవగాహన కలిగి నేలలో కలియ దున్నే పద్దతి అవలంభిస్తే భూమి సారవంతం పెరిగి దిగుబడులువస్తాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు.భూసారానికి ప్రమాదం..రైతులు పంట అవశేషాలకు నిప్పుపెట్టి బూడిద. చేస్తున్నారు. దీంతో భూమిలో పంటకు ఉపయోగపడే క్రిమి, కీటకాలు కూడా చనిపోయి భూసారానికి ప్రమాదకరంగా మారి పంటలకు తీవ్ర నష్టం కలుగుతోంది. వరి కొయ్యలను కాల్చితే సేంద్రియ కర్బన శాతం పెరిగి గాలిలో చేరి కాలుష్యం ఏర్పడుతోంది. వరి కొయ్యలకు కాల్చకుండా పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా కలియదున్నాలి

## మానేరు ప్రాజెక్టులో దూకి యువకుని ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో దూకి ఒక యువకుడు మంగళవారం ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఏలుపుగొండ గ్రామానికి చెందిన నందగిరి భరత్(31) యువకుడు ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రాజెక్టు ఒడ్డున సెల్ ఫోన్ బట్టలు చెప్పుల ఆధారంగా కుటుంబీకులు భరత్ గా గుర్తించారు. యువకుని ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు. శవం ఆచూకీకై రాత్రి వరకు గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బందితో ప్రాజెక్టు వద్దకు వెళ్లి పరిశీలించారు.

## అగ్ని ప్రమాదానికి గురై ఏఎస్సై మృతి

కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:

కరీంనగర్ సీసీఆర్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై రామస్వామి, ఈ నెల 17వ తేదీ ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యాడు.పోలీసుల కథనం మేరకు ... చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దురదృష్టవశాత్తు తొమ్మిది రోజుల అనంతరం చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఆయన మృతి చెందినట్లు తెలియజేశారు.

## దొంగతనం కేసులో ఇద్దరికీ జైలు శిక్ష, జరిమాన

వేములవాడ, ప్రభాతవార్త:

దొంగతనం కేసులో ఇద్దరి నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పునిచ్చినట్లు వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రవరం గ్రామంలోని మల్లికార్జున స్వామి టెంపుల్, హనుమాన్ టెంపుల్ లలో దొంగతనం జరిగిందని గ్రామానికి చెందిన ఊరడి రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దొంగతనాన్ని పాల్పడ్డ గోత్రాల నాగరాజు, మందల సాయికుమార్ పట్టుకోవడం జరిగిందని తెలిపారు. విచారణ అనంతరం విచారణ అధికారి ఎన్. గోపాల్ రెడ్డి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్సై రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున పి.విక్రాంత్ కేసు వాదించగా, పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి కె. జ్యోతిర్మయి దొంగతనాన్ని పాల్పడ్డ ఇద్దరు నిందితులకు 8 నెలల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా నిరుస్తూ తీర్పునిచ్చినట్లు సిఐ వీరప్రసాద్ తెలిపారు.

## పూర్వ ప్రాథమిక విద్య పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ..

మానకొండూర్, ప్రభాతవార్త :

పూర్వ ప్రాథమిక విద్య, విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊటూరు గ్రామంలో పూర్వ ప్రాథమిక విద్య, (అంగన్ వాడి )కేంద్రం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూర్వ ప్రాథమిక విద్య, (అంగన్వాడి )కేంద్రాల ద్వారా గర్భిని, బాలింతలకు, పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందజేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నూతనంగా యూనిఫామ్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు . ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రాలకు అవసరమయ్యే ఫర్నిచర్ ను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా విద్యార్థులకు యూనిఫామ్ ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి, మార్కెట్ చైర్మన్ ఓదలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సులోచన శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రేమిడి శ్రీనివాసరెడ్డి, సునీల్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్లు అరుణ, కోఆర్డినేటర్ ప్రణీత, అంగన్వాడి టీచర్లు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఈ.వి.ఎం ట్యాంపరింగ్ చేయడం అసాధ్యం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం) ట్యాంపరింగ్ చేయడం అసాధ్యం అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. భారత ఎన్నికల వ్యవస్థలో ఈ.వీ.ఎం స్థానంలో తిరిగి బ్యాలెట్ పేపర్ ఓటింగ్ నిర్వహించాలన్న ప్రజాహిత వాజ్య పిటిషన్లకు(పిల్) సమాధానం ఇస్తూ, అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టి వేసిందని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**-అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు**

మానకొండూర్, ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడినదని, 1949 నవంబర్ 26న ఆమోదించబడిన భారత రాజ్యాంగానికి నేటికి 75 ఏళ్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈరోజు భారతదేశంతో పాటుగా యావత్ ప్రపంచం భారత రాజ్యాంగాన్ని అనుసరించడం అంబేద్కర్ గొప్పతనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గశిగంటి సంపత్, దేవంపల్లి మాజీ సొసైటీ చైర్మన్ జీడి శ్యాంసుందర్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కోండ్రా సురేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనకం అశోక్, దళిత సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు తేజస్ ఫౌండేషన్ ద్వారా బాలల హక్కుల సంరక్షణ సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ హెల్ప్‌లైన్ నెంబర్లు బాలల హక్కుల పరిరక్షణ కొరకై 1098,హెల్ప్‌లైన్ నెంబర్ 100,సఖివన్ స్టాప్ సెంటర్ 181 వయోవృద్దుల హక్కుల పరిరక్షణ నంబర్ 14567 ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం,ఎలక్ట్రానిక్ వేస్టేజ్ పైన పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తేజ ఫౌండేషన్ సభ్యులు అటుకుల శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామ్మనోహర్‌చారి,ఉపాధ్యాయ బృందం చైల్డ్‌లైన్ సూపర్వైజర్ నీలం అశోక్,విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ వాసు పావని కల్లెడ వెటర్నిటీ అసిస్టెంట్ సర్జన్‌గా నియామకం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లెడ ప్రాథమిక పశువైద్య కేంద్రం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ వాసు పావని నియమితులయ్యారు. మంగళవారం రోజున డ్యూటీ బాధ్యతలు చేపట్టారు.ఈ నియామకం పట్ల జగిత్యాల ఏరియా ప్రధాన పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మదన్‌మోహన్‌రావు,వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్,లైవ్‌స్టాక్ అసిస్టెంట్ ఏ.రవీంధర్ శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం తూకం వేసి వెంటనే తరలించాలి

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ధాన్యం మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేసి ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలోని జగిత్యాల మండలంలో తిప్పన్నపేట్, సారంగాపూర్,మండలంలో సారంగాపూర్,పెంబట్ల, కోనాపూర్, లక్ష్మిదేవిపల్లి,అర్పపల్లి,లచ్చునాయక్‌తాండ,కొండాపూర్,బీర్‌పూర్ మండలంలో బీర్‌పూర్,నర్సింహులపల్లి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు.మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యం తూకం వేయాలని,వెంటనే ధాన్యం రైస్‌మిల్లులకు పంపించాలని,ఎప్పటికప్పుడు రైతుల డాటాను ఎంట్రీ చేయాలని తప్ప తాలు లేకుండా చూడాలని రైతులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు**

కోనరావుపేట ప్రబాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో మంగళవారం రోజున సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తతే ప్రధాన ఆయుధం అని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయలని తెలిపారు.మొబైల్ ఫోన్ కి ఆఫర్లు, డిస్కౌంట్ల పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్ లకు,కొత్త నంబర్ల నుండి వచ్చే ఏపీకే ఫైల్స్ డౌన్ లోడ్ చేస్తే మీ మొబైల్ హ్యాక్ అయ్యే అవకాశం ఉన్నందున వాటి పట్ల స్పందించవద్దు,సైబర్ మోసగాళ్లు మిమ్మల్ని ట్రాప్ చేయడానికి ఫ్లీస్ చేయడానికి విభిన్నమైన కార్యనిర్వహణతో బయటకు వస్తున్నారని, వాటిని కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధం అని తెలిపారు.పోలీస్ యూనిఫాంతో ఎవరైనా వీడియో కాల్స్ చేస్తే కంగారు పడొద్దని,డిజిటల్ అరెస్ట్ అంటూ దబాయిస్తే స్పందించవద్దని, కేంద్ర దర్యాప్తు సంస్థలు,పోలీసుల పేరుతో వచ్చే కాల్స్ పట్ల జాగ్రత వహించలని,అసలు డిజిటల్ అరెస్ట్ అనే పద్దతి లేనే లేదు అట్టి కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల తీయని మాటల వలలో పడి వ్యక్తిగత విషయాలు, ఫోటోలు అస్సలు ఇవ్వవద్దని,వ్యక్తి గత విషయాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఏమరుపాటుగా ఉండవద్దని ,సోషల్ మీడియా అకౌంట్స్ కి తప్పని సరిగా ప్రొఫైల్ లాక్ పెట్టుకోవాలని, సోషల్ మీడియా వేధికాకగా వేధిస్తే తక్షణమే పోలీస్ వారిని స్పందించాలని తెలిపారు.

